# కుమ్మేరా ఘటనను ఖండిస్తూ మంగపేటలో రజక సంఘం నిరసన




**మంగపేట,ఫిబ్రవరి 25డీడీ 9 వార్త**

తెలంగాణ రాష్ట్రంలోని నాగర్ కర్నూల్ జిల్లాలోని కుమ్మేరా గ్రామంలో రజక కుటుంబంపై జరిగిన దాడి ఘటనను ఖండిస్తూ, మంగపేట మండల కేంద్రంలోని తెలంగాణ సెంటర్‌లో రజక సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. మండల అధ్యక్షులు నూతులకంటి రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, సభ్యులు పాల్గొన్నారు. సంఘం నాయకులు మాట్లాడుతూ, కుమ్మేరా గ్రామానికి చెందిన బాధిత రజక కుటుంబానికి తక్షణ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఘటనకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా నాయకులు పావురాల భిక్షపతి, మండల ఉపాధ్యక్షులు కుదురుపాక జనార్దన్, ప్రధాన కార్యదర్శి లోంకా రాజు, రాచకొండ గణేష్, కోశాధికారి నూతులకంటి ఈశ్వర్ చంద్, గౌరవ సలహాదారులు గట్టికొప్పుల ఉపేందర్, తాటి రమణ, మహిళా అధ్యక్షులు పున్నెం నాగలక్ష్మి, ఉపాధ్యక్షులు నూతులకంటి రాధిక, ప్రధాన కార్యదర్శి కొండపర్తి రమ తదితరులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ, సమాజంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి పూర్తి రక్షణ, న్యాయం అందించాలని కోరారు.

నిరసన కార్యక్రమం శాంతియుతంగా ముగిసింది.

## మంగపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

# వార్షిక పరీక్షలు పరీక్షలు సజావుగా నిర్వహణ

- **చీఫ్ సూపరింటెండెంట్ గా జ్యోతిర్మయి**



**మంగపేట ఫిబ్రవరి25డీడీ 9వార్త**

ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలో ఉన్న ఏ ఎస్ ఎస్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మంగపేట లో నిర్వహించిన ప్రథమ సంవత్సరం వార్షిక పరీక్షలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా కొనసాగాయి. ఉదయం నిర్ణీత సమయానికి పరీక్షలు ప్రారంభమై, విద్యార్థులు క్రమశిక్షణతో పరీక్షలకు హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పర్యవేక్షణలో పరీక్షా నిర్వహణ జరిగింది.

ఈ పరీక్షలకు మొత్తం 124 మంది విద్యార్థిని, విద్యార్థులు హాజరు కావలసి ఉండగా, అనివార్య కారణాల వల్ల 10 మంది గైర్హాజరయ్యారు. ఫలితంగా 114 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. హాజరు శాతం సంతృప్తికరంగా ఉందని కళాశాల వర్గాలు పేర్కొన్నాయి.

పరీక్షా కేంద్రంలో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించినట్లు అధికారులు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్ష రాయగలిగేలా తాగునీరు, కూర్చునే ఏర్పాట్లు, పర్యవేక్షణ వంటి అంశాలను సక్రమంగా అమలు చేశారు. పరీక్షా నియమ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ సిబ్బంది విధులు నిర్వర్తించారు.

పరీక్షలు ప్రారంభానికి ముందు విద్యార్థులకు అవసరమైన సూచనలు అందజేశారు. సమయపాలన, నిష్పక్షపాత నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు పూర్తయ్యాయి.

మొత్తంగా ప్రథమ సంవత్సరం వార్షిక పరీక్షల తొలి రోజు సజావుగా సాగడం పట్ల కళాశాల యాజమాన్యం సంతృప్తి వ్యక్తం చేసింది. రానున్న పరీక్షలు కూడా ఇదే విధంగా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయని అధికారులు తెలిపారు.

# బొమ్మకూరు కాలువ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**జనగామ ఫిబ్రవరి 25 (డిడి 9వార్త )**

బొమ్మకూరు కాలువ పనులను వారం రోజుల్లో పూర్తి చేసి మంగలి బండ తండా వరకు నీరు అందించాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు అధికారులను ఆదేశించారు.

నర్మేట్ట మండలం హనుమంతపురం వద్ద బొమ్మకూరు ఎడమ ప్రధాన కాలువ పనులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు పరిశీలించారు. కాలువలో చేపడుతున్న పూడిక తీత పనులను అధికారులు, స్థానిక నాయకులతో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించారు. కాలువ ఎక్కడి నుండి ఎక్కడికి వెళ్తుంది, కాలువ ద్వారా ఎంత ఆయకట్టుకు సాగు నీరు అందుతుంది అనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాలువలో ఉన్న పూడిక, చెట్ల తొలగింపు పనులను వారం రోజులలో పూర్తి చేసి మంగలి బండ తండా వరకు సాగు నీరు అందించాలని అధికారులను ఆదేశించారు. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, జనగామ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జగదీష్ చందర్ రెడ్డి కొమురవెల్లి దేవస్థాన చైర్మన్ నరసింహ రెడ్డి, మాసంపల్లి లింగజీ ,కోళ్ల రవి శ్రవణ్ కుమార్ నీటి పారుదల శాఖ అధికారులు, ఇబ్రహీం పాషా ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# తెలంగాణ రాష్ట్ర మావోయిస్టు పార్టీ కార్యదర్శి బడే దామోదర్ అలియాస్ చొక్కారావు

- **లొంగుబాటుకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర డిజిపి కి కృతజ్ఞతలు తెలుపుతున్న**
- **మన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గొప్ప వీరయ్య**

**మంగపేట ఫిబ్రవరి 25డీడీ 9 వార్త**

ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాల్వపల్లి గ్రామ వాసి బడే దామోదర్ అలియాస్ చొక్కారావు మంగళవారం రోజున రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో రాష్ట్ర డిజిపి ఎదుట లొంగిపోయినందుకు జనజీవన స్రవంతిలో కలిసినందుకు ఆదివాసి సమాజం ఆదివాసి సంఘాలు సంతోషం వ్యక్తం చేస్తూ ఆయన ప్రస్థానం కాల్వపల్లి గ్రామంలో మొదలుపెట్టి పదొవ తరగతి పస్రా గ్రామం హైస్కూల్లో 1994 సంవత్సరంలో చదువుకొని ఇంటర్మీడియట్ గోవిందరావుపేట లో ఫస్ట్ ఇయర్ చదువుతుండగా రాడికల్ విప్లవ భావాలకు ఆకర్షితుడై 1995 సంవత్సరంలో పీపుల్స్ వార్ గ్రూపులో చేరారు నేటికీ 30 సంవత్సరాల మావోయిస్టు ఉద్యమంలో అంచలంచెలుగా ఎదిగి ఎన్నో వడుదుడుగులను ఎదుర్కొని నిస్వార్థంగా నమ్ముకున్న సిద్ధాంతం కొరకు పనిచేసి మంగళవారం రోజున రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో రాష్ట్ర డిజిపి ఎదుట లొంగిపోయినందుకు జనజీవన స్రవంతిలో కలిసినందుకు ఆదివాసి సంఘాలుగా సంతోషం వ్యక్తం చేస్తూ అదే స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు చేసి ప్రజలను చైతన్యం తేవాలని కోరుకుంటూ ఈ కార్యక్రమంలో మన్య సీమ జిల్లా నాయకులు,తొలేం నరసింహారావు, ఆక తిరుమలరావు, తోలేం సుధాకర్, చాద హరిబాబు, మన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మంగపేట మండలం అధ్యక్షుడు తాటి నాగరాజు, జబ్బ నరేష్, తదితరులు పాల్గొన్నారు

## కట్టు మల్లారం పోడు భూమి సమస్యపై ఎమ్మెల్యే

# పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక చొరవ

- **చట్ట పరిధిలో సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం..**

**మణుగూరు. ఫిబ్రవరి 25 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా, మణుగూరు మండలం లోని కట్టు మల్లారం గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న పోడు భూమి సమస్యపై ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం నాడు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఫారెస్ట్ అధికారులను క్యాంపు కార్యాలయానికి పిలిపించి సమస్యను సమగ్రంగా చర్చించారు. గ్రామ ప్రజలకు న్యాయం జరిగేలా చట్టపరమైన పరిధిలో పరిష్కారం కనుగొనేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు, గ్రామ సర్పంచ్ జిగిడి ప్రసాద్, కుంజా వీరభద్రం, కొర్సా చంద్రయ్య, కొర్సా వెంకటేశ్, కుంజా ప్రసాద్, మడకం లక్ష్మయ్య, మరియు గ్రామ ప్రతినిధులు పాల్గొన్నారు.గ్రామ ప్రజల హక్కులు పరిరక్షించేందుకు తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామ ప్రజలు తమ సమస్యపై స్పందించి చొరవ చూపిన ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.





# తెలంగాణ పోలీస్ క్రీడల్లో ములుగు జిల్లా క్రీడాకారులకు పతకాలు

- **అభినందించిన జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామనాథ్ ఐ పి ఎస్**
- **మరింతగా రాణించాలి - క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
4వ తెలంగాణ పోలీస్ క్రీడా పోటీలు ఫిబ్రవరి 16 నుండి 21 వరకు సైబరాబాద్ లో ఘనంగా నిర్వహించబడ్డాయి.రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఈ క్రీడా పోటీల్లో ములుగు జిల్లా పోలీస్ సిబ్బంది విశిష్ట ప్రతిభ కనబరిచి పతకాలు సాధించడం గర్వ కారణం. ఈ క్రీడా పోటీల్లో ములుగు జిల్లా నుంచి పాల్గొన్న వారిలో ఇద్దరు పోలీస్ సిబ్బంది పతకాలు సాధించి జిల్లా పోలీస్ శాఖకు పేరు ప్రతిష్ఠలు తీసుకువచ్చారు.

**పతక విజేతలు:**

1.అమిత్ కుమార్ సింగ్
రెజ్లింగ్ కుస్తీ పోటీల్లో 63 కిలోల విభాగంలో సిల్వర్ మెడల్ సాధించారు
తండ్రి: బింద్యాచల్ సింగ్
హోదా: హెడ్ కానిస్టేబుల్ నెంబర్ 721 డిఏఆర్ ములుగు

2.మేకల నాగరాజు
జూడో 81కేజీలా భాగంలో సిల్వర్ మెడల్
82 కిలోల కుస్తీ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించడం జరిగింది
తండ్రి: కృష్ణమూర్తి
హోదా: పోలీస్ కానిస్టేబుల్ నెంబర్ 70 ములుగు స్పెషల్ పార్టీ

ఈ సందర్భంగా ఈరోజు ములుగు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఇద్దరు పతక విజేతలను అభినందించారు. వారి కృషి, పట్టుదల మరియు క్రీడా స్ఫూర్తిని ప్రశంసిస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. జిల్లా పోలీస్ సిబ్బంది విజేతలకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

---



# ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్ష

**వాజేడు, ఫిబ్రవరి 25 (డిడి9 వార్త):**
వాజేడు మండలంలో అభివృద్ధి పనుల అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు నిర్ణీత గడువులోపు పూర్తిచేయాలని, పనుల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వేసవిలో తాగునీటి సమస్య రాకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ఇంటి పన్నులు ఈ నెలాఖరులోపు వంద శాతం వసూలు చేయాలని స్పష్టం చేశారు. ఉపాధి హామీ పథకం కింద ప్రతి గ్రామపంచాయతీలో రోజుకు కనీసం 70 మందికి పని కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి మోహన్ తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

---

# రాష్ట్ర స్థాయి అవార్డు గ్రహీత శ్రీ చిగురుపాటి భద్రయ్య గారిని ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు..

- **ప్రకృతి సేద్యం పర్యావరణ పరిరక్షణ కు ఎంతగానో తోడ్పడుతుంది --- ఎమ్మెల్యే.**

**మణుగూరు. ఫిబ్రవరి 25 (డి డి 9వార్త)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలానికి చెందిన రైతు చిగురుపాటి భద్రయ్య గారు వరి పంటను ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేసి రాష్ట్ర స్థాయి ప్రతిష్టాత్మకమైన స్టేట్ రైతురత్న అవార్డు అందుకోవడం పట్ల ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భద్రయ్య గారిని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేశారు. ప్రకృతి వ్యవసాయం రైతుల ఖర్చులను తగ్గిస్తూ, ఆరోగ్యకరమైన పంటల ఉత్పత్తికి దోహదపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రకృతి సేద్యం పర్యావరణ పరిరక్షణకు తోడ్పడటంతో పాటు రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా మార్గదర్శకంగా నిలుస్తుందని ఎమ్మెల్యే పాయం తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి సింగారం ఉప సర్పంచ్ గాండ్ల



సురేష్, కరకగూడెం మండల అధ్యక్షులు ఇక్బాల్ హుస్సేన్, స్థానిక నాయకులు, రైతు సంఘాల ప్రతినిధులు మరియు మండల ప్రముఖులు పాల్గొన్నారు.

---

# పోలీసుల వేట.. నిందితుడి అరెస్టు

- **జగద్గిరిగుట్టలో 14 తులాల బంగారం అపహరణ. నిందితుడి రిమాండ్**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9వార్త(ఫిబ్రవరి25):**
బయటకు వెళ్తూ ఇంటి తాళం చెవిని దాచిన చోటే దొంగకు దొరకడంతో.. పని సులువైందనుకున్నాడో దొంగ. అదను చూసి ఇంట్లోకి ప్రవేశించి 14 తులాల బంగారు ఆభరణాలను దోచి ఉడాయించాడు.ఈ ఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్లమ్మబండలో వెలుగుచూసింది. జగద్గిరిగుట్ట డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.ఎల్లమ్మబండ దత్తాత్రేయ కాలనీకి చెందిన రేకపల్లి లక్ష్మి (63) ఈ




నెల 23న సాయంత్రం 4.30 గంటల సమయంలో ఇంటికి తాళం వేశారు.ఆ తాళం చెవిని తలుపు పక్కనే ఉన్న డ్రమ్ కింద దాచి బయటకు వెళ్లారు.అయితే ఆమె తాళం దాస్తున్న విషయాన్ని అదే కాలనీకి చెందిన పత్రో శంకర్ (36) గమనించాడు.ఆమె వెళ్లగానే నిందితుడు డ్రమ్ కింద ఉన్న తాళంతో తలుపులు తీసి లోపలికి ప్రవేశించాడు.టీవీ టేబుల్పైనే ఉన్న అల్మారా తాళం చెవులతో లాకర్ను తెరిచి అందులోని సుమారు 14 తులాల బంగారు నగలను దొంగిలించి పరారయ్యాడు.

(ఈ నెల 23న) సాయంత్రం 6 గంటల ప్రాంతంలో ఇంటికి చేరుకున్న లక్ష్మి దంపతులు,అల్మారా తెరిచి ఉండటం చూసి ఆందోళన చెందారు.నగలు పోయినట్లు గుర్తించి వెంటనే జగద్గిరిగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు.రంగంలోకి దిగిన పోలీసులు విశ్వసనీయ సమాచారం మేరకు, సాంకేతిక ఆధారాల లతో నిందితుడు పత్రో శంకర్ను అదుపులోకి తీసుకున్నారు.విచారణలో నిందితుడు దొంగతనం విషయమై అంగీకరించాడు. అతని వద్ద నుంచి ఒక బంగారు హారం, నల్లపూసల గొలుసు, మూడు పొరల గొలుసు, లాకెట్ ఉన్న గొలుసు,నాలుగు ఉంగరాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు.

**పోలీసుల సూచనలు..**
తాళం చెవులను డోర్ మ్యాట్ల కింద, షూ రాక్‌లలో,కిటికీల సందుల్లో లేదా డ్రమ్ముల వెనుక దాచవద్దని పోలీసులు సూచిస్తున్నారు...

---

# లక్ష్మీదేవి పేట హైస్కూల్లో వృక్ష పూజ

- **ప్రకృతి మాతను గౌరవిస్తు వృక్షపూజలు నిర్వహించిన ఉపాధ్యాయులు**
- **స్కూల్ కాంప్లెక్స్ మీటింగులో ఉపాధ్యాయుల ప్రత్యేక కార్యక్రమం**
- **విద్యార్థులను ఆకర్షించిన వృక్ష పూజ**
- **పర్యావరణ పరిరక్షణకు వృక్షాలను కాపాడాలి**
- **రిసోర్స్ పర్సన్ తిప్పన బోయిన రామకృష్ణ**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లక్ష్మీదేవి పేటలో నిర్వహించిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల పాఠశాల సముదాయ సమావేశం నిర్వహించనైనది.మాదిరి పాఠ్య బోధనలో ఇంచార్జ్ ఆర్. పి.తిప్పన బోయిన రామకృష్ణ విద్యార్థులకు ప్రకృతిలో చెట్టు యొక్క గొప్పతనం వివరించాడు. మన అభివృద్ధి కోసం చెట్లను నరికి వేయడం,పర్యావరణానికి హాని తలపెట్టడం చాలా బాధాకరమైన విషయం. మానవాళికి, పక్షులకు, జంతువులకు మరియు ఎన్నో జీవరాసులకు ఆలవాలమై చెట్టు మనకు ఒక అమ్మలా వ్యవహరిస్తున్నదని, మనందరం ప్రకృతిని ప్రేమించాలి చెట్లను అమ్మలా పూజించాలి. ఇట్టి విషయంలో అందరిని చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత విద్యార్థుల మీద ఉపాధ్యాయుల మీద ఎంతగానో ఉందని తెలియజేస్తూ వృక్షపూజ నిర్వహించనైనది. ముఖ్య అతిథిగా సోషల్ ఫోరం అధ్యక్షులు బి. కమలాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి



సురేష్, సూత్రాల రవి, ఆర్. పి. లు ఏడు కొండలు, నాగేశ్వర్ రావు మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**విద్యార్థులను ఆకట్టుకున్న చెట్టమ్మ పాట**
మండలంలోని లక్ష్మీదేవి పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో జరిగిన వృక్ష పూజ కార్యక్రమంలో నార్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు నరసింహ పాడిన చెట్టమ్మ చెట్టమ్మ పాట అందరిని ఆకట్టుకుంది. చెట్టు యొక్క ప్రాధాన్యత అది ప్రజలకు చేసే మేలును వివరిస్తూ రాగయుక్తంగా పాడిన ఆ పాట ఎంతోమందిని ఆలోచనలో ముంచెత్తింది.




# తోగ్గుడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభ..

- **గ్రామపంచాయతీ లో నెలకొన్న సమస్యలపై అధ్యయనం.**
- **ఉపాధి హామీ కూలీలకు పనిముట్లు అందజేత.**

**మణుగూరు. ఫిబ్రవరి 25 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని తోగ్గుడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మడకం క్రిష్ణ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పంచాయతీ లో నెలకొన్న సమస్యలపై చర్చించడం జరిగింది.ముఖ్యంగా మౌలిక సౌకర్యాలైన త్రాగునీరు, శానిటేషన్ కమిటీ ఏర్పాటు గురించి చర్చించడం జరిగింది. రానున్న వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని పంచాయతీలో ఎక్కడా నీటి సరఫరాలో అంతరాయం కలగకుండా చూడాలని తీర్మానించడం జరిగింది. అలాగే గ్రామంలో సొంత ఇల్లు లేనివారు ఇందిరమ్మ ఇంటికోసం దరఖాస్తు చేసుకున్నారు. ఉపాధి హామీ పనికోసం కూడా దరఖాస్తులు అందించారు.గ్రామంలో ఎక్కడెక్కడ సి సి రోడ్లు, గ్రావెల్ రోడ్లు అవసరమో గుర్తించి నివేదికలు తయారుచేయాలని తీర్మానం చేశారు.

అనంతరం పంచాయతీ పరిధి లోని ఉపాధి హామీ పనులకు వెళ్ళే కూలీలకు నూతన పనిముట్లను(గడ్డపారలు, మరియు తట్టలు) ప్రతి గ్రూప్ కి పంపిణీ చేశారు.స్థానికంగా ఉపాధి పొందుట కొరకు ప్రోత్సాహం కింద వీటిని అందజేసినట్టు సర్పంచ్ తెలియచేశారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ మడకం క్రిష్ణ,పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణి, ఉప సర్పంచ్ కొమరం మహేష్ మరియు పాలక వర్గ సభ్యులు, గ్రామ పెద్దలు,ప్రజలు పాల్గొన్నారు.

# బీరు బాటిల్‌తో దాడి కేసు – ఇద్దరు నిందితులకు జ్యుడీషియల్ కస్టడీ

- **ములుగు జేఎఫ్‌సీఎం కోర్టు ఆదేశాలతో పరకాల జైలుకు తరలింపు**

**మంగపేట ఫిబ్రవరి 25డీడీ 9 వార్త**

ములుగు జిల్లా పరిధిలో సంచలనం రేపిన బీరు బాటిల్ దాడి కేసులో ఇద్దరు యువకులను పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. బాధితుడిపై బీరు బాటిల్‌తో దాడి చేసినట్లు నమోదైన ఈ ఘటన స్థానికంగా ఉద్రిక్తతకు దారితీసింది. పోలీసుల వివరాల ప్రకారం, కమలాపూర్ గ్రామానికి చెందిన A1. పార్వతోజు నితిన్ (23) – తండ్రి వీరాచారి, వృత్తి: కార్పెంటర్, కులం: వడ్రంగి A2. పార్వతోజు రాకేష్ (26) – తండ్రి వీరాచారి, వృత్తి: మెకానిక్, కులం: వడ్రంగి ఇద్దరూ కలిసి బాధితుడిపై బీరు బాటిల్‌తో దాడి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనపై బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా సాక్ష్యాలను సేకరించిన అనంతరం నిందితులను అదుపులోకి తీసుకుని ములుగు జే ఎఫ్ సి ఎం కోర్టు లో హాజరు పరిచారు. కేసును పరిశీలించిన గౌరవ న్యాయమూర్తి నిందితులను జ్యుడీషియల్ కస్టడీకి రిమాండ్ చేస్తూ 14 రోజుల పాటు జైలులో ఉంచాలని ఆదేశించారు. కోర్టు ఆదేశాల మేరకు ఇద్దరు నిందితులను పరకాల సబ్ జైల్ కు తరలించారు. ఈ సంఘటన గ్రామంలో చర్చనీయాంశమైందిగా మారింది. గ్రామస్తులు శాంతి భద్రతలు కాపాడాలని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# బృందావనం వెంచర్ అక్రమాలపై అధికారుల మౌన ముద్ర..

- **ఇంకెన్నాళ్లీ కాలయాపన?నిబంధనలు గాలికి నాలాలు కబ్జాకు!**
- **కొందుర్గులో రియల్టర్ల వాగు దోపిడీపై సాక్ష్యాలున్నా కదలని ఇరిగేషన్ యంత్రాంగం**
- **రైతుల కన్నీరు కనిపిస్తలేదా? వాల్టాచట్టంచచ్చిపోయిందా?**




**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9వార్త(ఫిబ్రవరి25):::**

కొందుర్గు,రంగారెడ్డి జిల్లా:ప్రభుత్వ నిబంధనలు అమలు చేయాల్సిన అధికారులే.నిబంధనలు ఉల్లంఘిస్తున్న రియల్టర్లకు అండగా నిలుస్తున్నారా? గతంలో 'బృందావనం వెంచర్' అక్రమాలపై ఆధారాలతో సహా వార్తలు వచ్చినా, క్షేత్ర స్థాయిలో వాస్తవాలు కళ్లకు కడుతున్నా అధికారుల్లో చలనం లేకపోవడం వెనుక మర్మమేమిటి?

**రికార్డుల్లో ఆక్రమణలు.. క్షేత్రస్థాయిలో అండదండలు!**

సర్వే నంబర్లు 66, 67, 68, 69/1 లో వెలిసిన ఈ బృందావనం టౌన్‌షిప్‌లో 2020 జూలై 28న అప్పటి ఇరిగేషన్ శాఖ అధికారులు (DE, AE) స్వయంగా పర్యటించి, నాలా ఆక్రమణకు గురైనట్లు నిర్ధారించారు. 10 మీటర్ల నాలా ఉండాల్సిన చోట అది 3 మీటర్లకు కుంచించుకు పోయిందని రికార్డుల్లో పేర్కొన్నారు. మరి నాలుగేళ్లు గడుస్తున్నా, ఆ ఆక్రమణలను ఎందుకు తొలగించలేదు? ఆ నోటీసులు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయా? లేక రియల్టర్ల 'మామూళ్ల' మత్తులో అధికారులు జోగుతున్నారా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

**రైతుల పొట్ట కొడుతున్న రియల్ ఎస్టేట్ మాఫియా**

వాగు వెడల్పును తగ్గించి కృత్రిమ నిర్మాణాలు చేపట్టడం వల్ల వర్షాకాలంలో నీరు వెనక్కి తన్ని ఎగువన ఉన్న రైతుల పంట పొలాలు నీట మునుగుతున్నాయి. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి అందక రైతులు లబోదిబోమంటుంటే, రియల్టర్లు మాత్రం కోట్లు గడిస్తున్నారు. రైతుల గోడు వినే నాథుడే లేకపోవడం శోచనీయం.

**ప్రశ్నిస్తున్న ప్రజలు:**

18 ఎకరాలకు దరఖాస్తు చేస్తే 1.07 ఎకరాలు మినహాయించినా, ఆ భూమిని కూడా కబ్జా చేసి ప్లాట్లు ఎలా చేశారు?

వాల్టా (WALTA) చట్టం ప్రకారం సహజ వనరులను కాపాడాల్సిన బాధ్యత అధికారులకు లేదా?


అధికారుల మౌనం చూస్తుంటే ఇది 'నిర్లక్ష్యం' కాదు,రియల్టర్లతో కుమ్మక్కైన 'వ్యూహాత్మక మౌనం' అని స్పష్టమవుతోంది.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్,ఉన్నతాధికారు లు స్పందించి బృందావనం వెంచర్‌లోని అక్రమ నిర్మాణాలను కూల్చివేసి, నాలాను పునరుద్ధరించాలి. లేనిపక్షంలో బాధిత రైతులు, ప్రజా సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని బాధితులు హెచ్చరిస్తున్నారు.

# “నా కొడుకు వస్తున్నాడు” అంటూ ఆనంద బాష్పాలు

- **బడే దామోదర్ తల్లి భావోద్వేగం.**
- **30 ఏళ్లుగా ఎదురుచూసిన తల్లికి నెరవేరిన ఆశ.**
- **వృద్ధాప్యంలోనూ కొడుకును చూడాలనే ఆరాటం.**
- **గ్రామాన్ని సందర్శించిన విలేకరులతో సంబర క్షణాలు.**
- **కాల్వపెల్లిలో పండుగ వాతావరణం... ఎదురుచూపులు కొనసాగుతున్నాయి.**
- **ఏజెన్సీ గ్రామాల్లో దామోదర్ రాకపై చర్చలు.**
- **అడవిని వీడి ఇంటిబాట పట్టిన దామోదర్.**
- **ఆరోగ్య కారణాలతో లొంగిపోయినట్లు సమాచారం.**
- **ప్రజల కోసం పోరాటం ముగించి కుటుంబం వైపు అడుగులు.**
- **కన్నపేగు బంధం కోసం ఊరికి తిరిగొస్తున్న దామోదర్.**

**ఏటూరునాగారం క్రైం,ఫిబ్రవరి 25, (డీడీ9 వార్త):**

ఎన్నో ఏళ్లుగా కొడుకును చూడాలనే ఆశతో ఎదురుచూస్తున్న వృద్ధ తల్లి బత్కవ్వకు ఇప్పుడు ఆ కల నెరవేరబోతోంది. ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాల్వపెల్లి గ్రామానికి చెందిన దామోదర్ అడవిని వదిలి పోలీసుల ఎదుట లొంగిపోయాడనే వార్త గ్రామానికి చేరగానే అక్కడ ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. “నా కొడుకు వస్తున్నాడు” అన్న మాట విన్న వెంటనే మంచం పట్టిన వృద్ధురాలు బత్కవ్వ భావోద్వేగానికి లోనై ఆనందబాష్పాలు కార్చింది. గ్రామస్తులు ఆమె ఇంటికి చేరుకుని దామోదర్ త్వరలో గ్రామానికి వస్తాడని చెప్పడంతో బత్కవ్వ సంబరపడింది. “ఎన్నో సంవత్సరాలుగా నా కొడుకును చూడాలని కళ్లలో ఒత్తులు పెట్టుకుని ఎదురు చూశాను. అడవిలో ఎలా ఉన్నాడో, ఏమి తిన్నాడో తెలియదు” అంటూ ఆమె భావోద్వేగంగా మాట్లాడింది. వృద్ధాప్యం, అనారోగ్యంతో బాధపడుతున్న తన పరిస్థితిని గుర్తుచేసుకుంటూ దేవుడికే తన కష్టం తెలుసని ఆవేదన వ్యక్తం చేసింది.



**కాల్వపెల్లిలో పండుగ వాతావరణం**

దామోదర్ లొంగిపోయాడన్న సమాచారం వెలువడినప్పటి నుంచి కాల్వపెల్లి గ్రామం మొత్తం పండుగ వాతావరణంలో మునిగిపోయింది. గ్రామస్తులు, యువకులు, స్నేహితులు అతని రాక కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని ఇతర గ్రామాల్లో కూడా ఇదే చర్చ నడుస్తోంది. “ఎప్పుడొస్తాడు... ఎప్పుడు చూస్తామా” అనే ఆసక్తి గ్రామ ప్రజల్లో కనిపిస్తోంది.



**ఏజెన్సీ ప్రజల్లో ఆసక్తి**

దామోదర్ అడవిలో దశాబ్దాలుగా కొనసాగించిన జీవితం, ప్రాంతీయంగా అతనికి ఉన్న పరిచయం కారణంగా ఏజెన్సీ ప్రాంత ప్రజలు అతన్ని చూడాలని ఆసక్తి చూపుతున్నారు. గతంలో కూడా లొంగిపోయాడనే వదంతులు వినిపించినప్పటికీ, ఈసారి నిజంగా ఇంటిబాట పట్టాడన్న వార్త ప్రజల్లో చర్చనీయాంశమైంది.

**అడవి వీడి ఇంటిబాట**

**ఆరోగ్య సమస్యల కారణంగా అడవిని విడిచి లొంగిపోయినట్లు సమాచారం. మూడు దశాబ్దాలుగా అడవిలో కొనసాగిన జీవితానికి ముగింపు పలికి కుటుంబ సభ్యులను కలుసుకోవాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. కన్నపేగు బంధం, వృద్ధ తల్లిదండ్రుల ఆశలు తనను తిరిగి ఊరికి రప్పించాయని అతను తెలిపినట్లు సమాచారం. దామోదర్ గ్రామానికి రానున్న నేపథ్యంలో కాల్వపెల్లిలో ఆనందం, భావోద్వేగం కలిసిన వాతావరణం నెలకొంది. ఎన్నో సంవత్సరాల తర్వాత కుటుంబం కలుసుకోబోతున్న ఈ క్షణం గ్రామస్తులను కూడా భావోద్వేగానికి గురిచేస్తోంది.**

# అరుదైన గౌరవం...

- **వరంగల్ ఎంపీ డా. కడియం కావ్యకి అంతర్జాతీయ పార్లమెంటరీ బాధ్యత**



**జనగామ ఫిబ్రవరి 25 ( డిడి 9 వార్త )**

ఇండియా-సౌదీ అరేబియా పార్లమెంటరీ ఫ్రెండ్‌షిప్ గ్రూప్ సభ్యురాలిగా ఎంపికైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్యకి అరుదైన గౌరవం దక్కింది. ఇటీవల ఏర్పాటు చేసిన ఇండియా-సౌదీ అరేబియా పార్లమెంటరీ ఫ్రెండ్‌షిప్ గ్రూప్ సభ్యురాలిగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారిని గౌరవనీయ లోక్‌సభ స్పీకర్ నామినేట్ చేశారు. ఈ మేరకు లోక్‌సభ సెక్రటేరియట్ (కాన్ఫరెన్స్ అండ్ ప్రోటోకాల్ బ్రాంచ్) అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. భారతదేశం - సౌదీ అరేబియా మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడం, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక రంగాల్లో సహకారాన్ని విస్తరించడమే లక్ష్యంగా ఈ పార్లమెంటరీ ఫ్రెండ్‌షిప్ గ్రూప్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యకీ మాట్లాడుతూ, ఈ బాధ్యత తనకు అప్పగించినందుకు లోక్‌సభ స్పీకర్ గారికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కృతజ్ఞతలు తెలిపారు. భారత్-సౌదీ అరేబియా మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా పార్లమెంటరీ స్థాయిలో తన వంతు కృషి చేస్తానని ఎంపీ స్పష్టం చేశారు. ఈ నామినేషన్ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గానికి గర్వకారణమని, అంతర్జాతీయ పార్లమెంటరీ వేదికపై తెలంగాణకు మరింత గుర్తింపు తీసుకువస్తుందని ఎంపీ అభిప్రాయపడ్డారు.

---

# ఆదివాసి సంఘాల ఎఫ్డిఓ కార్యాలయం ముట్టడి వాయిదా

- **తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అలేం కోటి ప్రకటన**



**మణుగూరు. ఫిబ్రవరి 25 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణం లో మంగళ వారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈ నెల 28న ఆదివాసి సంఘాలతో కలిసి ఎఫ్డిఓ కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. అయితే అనివార్య కారణాల వల్ల ఆ కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అలేం కోటి వెల్లడించారు. రాష్ట్ర కమిటీ సూచనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఆదివాసీల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇసుక సొసైటీలను ఏర్పాటు చేసి ఇసుక ర్యాంపులను కేటాయించినప్పటికీ, కొంతమంది వ్యక్తులు కావాలనే ఆటంకాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. కోడిగుడ్డు మీద ఈకలు పీకే విధంగా స్వార్థపరులు వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఇసుక ర్యాంపుల్లో ఏవైనా అక్రమాలు జరిగితే ఆదివాసి సంఘాలే ఏకమై స్వచ్ఛందంగా పోరాటం చేస్తాయని స్పష్టం చేశారు. ఎలాంటి రాజకీయ పార్టీలు లేదా ఇతర శక్తులతో కలిసి పనిచేయబోమని, తమ సంఘం నియమ నిబంధనలు (బైలా) ప్రకారం రాజకీయ నాయకులతో కలిసే ప్రసక్తే లేదని పేర్కొన్నారు. ప్రస్తుతం ఎస్టీ వర్గాల్లో లంబాడా-కోయా సామాజిక వర్గాల మధ్య రిజర్వేషన్ల అంశంపై వివాదాలు కొనసాగుతున్న నేపథ్యంలో, ప్రభుత్వాన్ని ఒప్పించి న్యాయపరంగా రిజర్వేషన్లు సాధించేందుకు తుడుం దెబ్బ ముందుకు సాగుతుందని తెలిపారు.

రాబోయే రోజుల్లో ముఖ్యమైన అంశాలపైనే తమ కార్యాచరణ కొనసాగుతుందని, అవసరమైతే తదుపరి ఉద్యమాలను రాష్ట్ర కమిటీ నిర్ణయిస్తుందని ఆయన వెల్లడించారు.

---

# బెంగళూరులో తెలంగాణ ఉపాధ్యాయుల సాంస్కృతిక సందడి

- **ప్రాంతీయ ఆంగ్ల విద్యా సంస్థ (RIE-SI)లో ఘనంగా రీజినల్ కాంట్రిబ్యూషన్ డే**
- **హనుమంతుడి వేషధారణలో అలరించిన భద్రాద్రి జిల్లా ఉపాధ్యాయుడు మోహన్ కుమార్**




**భద్రాచలం, ఫిబ్రవరి 26 డిడి9 వార్త**

దక్షిణ భారతదేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన బెంగళూరు జ్ఞాన భారతి క్యాంపస్‌లోని 'రీజినల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్' (RIESI) వేదికగా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు మిన్నంటాయి. 202526 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న 30 రోజుల సర్టిఫికేట్ ఇన్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ (CELT) శిక్షణలో భాగంగా బుధవారం నిర్వహించిన 'రీజినల్ కాంట్రిబ్యూషన్' కార్యక్రమంలో తెలంగాణ ఉపాధ్యాయులు తమ ప్రతిభతో ఆకట్టుకున్నారు.

**తెలంగాణ వైభవం చాటిన ప్రదర్శనలు:**

శిక్షణలో భాగంగా మూడో బ్యాచ్‌కు చెందిన ఐదు దక్షిణ భారత రాష్ట్రాల ఉపాధ్యాయులు తమ ప్రాంతీయ కళలను ప్రదర్శించారు. తెలంగాణ రాష్ట్రం తరపున వివిధ జిల్లాల నుంచి హాజరైన ఉపాధ్యాయులు రాష్ట్ర సాంస్కృతిక చిహ్నామైన బతుకమ్మ, వీరనారి రుద్రమదేవి ఏకపాత్రాభినయం, మరియు వనదేవతల పండుగ సమ్మక్కసారక్క జాతరపై నిర్వహించిన ప్రదర్శనలు ఆహూతులను విశేషంగా అలరించాయి. అలాగే పురాణ గాథ అయిన మహాభారతంలోని కౌరవపాండవ అంశంపై ప్రదర్శించిన హాస్యభరిత స్కిట్ నవ్వులు పూయించింది. ఇందులో శకుని పాత్రలో మళ్ళ మోహన్ కుమార్ తన నటనతో మెప్పించారు.

**హనుమంతుడి పాత్రలో భద్రాద్రి ఉపాధ్యాయుడు:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం పెద్దపాడు ఎంపీపీఎస్ పాఠశాల సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడు మళ్ళ మోహన్ కుమార్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. దక్షిణ అయోధ్యగా పిలువబడే భద్రాచలం రామచంద్రస్వామి క్షేత్ర విశేషాలను వివరిస్తూ 'అందరి బంధువయ' పాటపై ఉపాధ్యాయ బృందంతో కలిసి ఆయన నృత్య రూపకాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన వేసిన హనుమంతుడి వేషధారణ, ప్రదర్శన అందరినీ మంత్రముగ్ధులను చేసింది.

తెలంగాణ ఉపాధ్యాయుల ప్రదర్శనను ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ సిప్రియన్ మంథారో, అకాడమిక్ హెడ్ మరియు తెలంగాణ ఇన్‌ఛార్జ్ రవి నారాయణ చక్రకుడి, కోర్సు డైరెక్టర్ హితేష్ సి భగత్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రొఫెసర్లు పూజ గిరి, ఉస్మా ఎస్ రాహేల్, సుమన్ బండి ఉపాధ్యాయుల సృజనాత్మకతను కొనియాడారు. ఇంగ్లీష్ బోధనలో శిక్షణ పొందుతూనే, తమ ప్రాంతీయ అస్తిత్వాన్ని చాటిన ఉపాధ్యాయులను ఈ సందర్భంగా వారు శ్లాఘించారు.

---

# గురుకులాల సమస్యలను వెంటనే పరిష్కరించాలి: సెక్రటరీ సీతాలక్ష్మికి DSFI వినతి

**హైదరాబాద్, (మాసబ్ ట్యాంక్)ఫిబ్రవరి 25,(డిడి9 వార్త)**

తెలంగాణ రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల్లో నెలకొన్న మౌలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ డెమోక్రటిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (DSFI) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గురుకుల సొసైటీ కార్యదర్శి సీతాలక్ష్మిను మాసబ్ ట్యాంక్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు.

**విద్యార్థులు రోడ్లెక్కడం ఆందోళనకరం**

ఈ సందర్భంగా DSFI రాష్ట్ర కార్యదర్శి కెలోత్ సాయికుమార్, రాష్ట్ర కోశాధికారి గుగులోతు సూర్య ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో విద్యార్థులు తమ సమస్యల పరిష్కారం కోసం స్వయంగా ఆందోళనలు చేపట్టడం బాధాకరమని తెలిపారు. చదువుకునే వయసులో విద్యార్థులు కనీస వసతుల కోసం ధర్నాలు చేయాల్సి రావడం ప్రభుత్వ వ్యవస్థల వైఫల్యాన్ని సూచిస్తుందని విమర్శించారు.

ముఖ్యంగా పాలకుర్తి, మహబూబాబాద్ జిల్లా, జనగామ జిల్లా, వికారాబాద్ జిల్లా ప్రాంతాల్లో గురుకులాల్లో తీవ్ర సమస్యలు ఉన్నాయని కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థులు ఆందోళనలు చేపట్టిన ప్రాంతాల్లో ఉన్నత స్థాయి విచారణ కమిటీ ఏర్పాటు చేసి పూర్తి స్థాయిలో విచారణ జరపాలని కోరారు.

**నాణ్యతలేని భోజనం – అపరిశుభ్ర హాస్టళ్లు**

గురుకుల హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదని, తగిన టాయిలెట్ సౌకర్యాలు లేక ముఖ్యంగా విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని DSFI నాయకులు పేర్కొన్నారు. పలు చోట్ల తాగునీటి సమస్య తీవ్రంగా ఉండటంతో విద్యార్థుల ఆరోగ్యం దెబ్బతింటోందని ఆరోపించారు.

**తక్షణ చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళనలు**

ప్రభుత్వం మరియు గురుకుల సొసైటీ అధికారులు యుద్ధ ప్రాతిపదికన స్పందించి మౌలిక వసతులను మెరుగుపరచాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో DSFI నాయకులు తరుణ్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.,



---

## వరంగల్ ఈఎస్ఐ ఆసుపత్రిని

# ఆకస్మికంగా తనిఖీ చేసిన కడియం కావ్య

**జనగామ ఫిబ్రవరి 25 (డిడి 9వార్త )**

వరంగల్ ఈఎస్ఐ ఆసుపత్రిని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారు జిల్లా కలెక్టర్ సత్య శారద గారితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అవుట్ పేషెంట్ విభాగం, ఇన్‌పేషెంట్ వార్డులు, మందుల సరఫరా, వైద్య సేవల పరిస్థితిని ఎంపీ స్వయంగా పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారికి అందుతున్న చికిత్సపై వివరాలు తెలుసుకున్నారు. వరంగల్ జిల్లాకు త్వరలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, మెగా టెక్స్‌టైల్ పార్క్, విమానాశ్రయం వంటి మూడు ప్రధాన ప్రాజెక్టులు రానున్న నేపథ్యంలో కార్మికుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలిపారు. ఈ కారణంగా చికిత్స కోసం ఈఎస్ఐ ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య మరింత పెరుగుతుందని పేర్కొంటూ, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆసుపత్రి సౌకర్యాలను ఇప్పటినుంచే బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే ఈఎస్ఐ ఆసుపత్రిని తనిఖీ చేసినట్లు ఎంపీ వెల్లడించారు. అనంతరం ఆసుపత్రి వైద్యులు, నర్సులు, సిబ్బందితో సమావేశమై ఆసుపత్రి నిర్వహణ, సౌకర్యాల లోటుపాట్లు, సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. వైద్యుల ఖాళీల భర్తీ, మందుల కొరత, శానిటేషన్ పరిస్థితులపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు.ఆసుపత్రికి అవసరమైన నిధులు, వసతులు తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కార దిశగా కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు.



ఆసుపత్రి పరిసరాల్లో పరిశుభ్రతను మెరుగుపరచడంతో పాటు జంగిల్ క్లియరెన్స్ చేపట్టి తక్షణమే శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య సూచించారు.

ఈ కార్యక్రమంలో DMHO డాక్టర్ బి. సాంబశివరావు, ఆసుపత్రి సివిల్ సర్జన్స్ డాక్టర్ స్వరాజ్యలక్ష్మి, డాక్టర్ అశోక్, డాక్టర్ రామచంద్ర, ఆర్ ఎం ఓ డాక్టర్ యుగేందర్ ఇతర వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వట్టివాగు ప్రాజెక్టు డిజైన్ మార్పుపై రైతుల ఆగ్రహం...

- **పరిహారం లేకుండా భూముల స్వాధీనం ఆరోపణలు**
- **ప్రాజెక్టు స్థలాన్ని సందర్శించిన రేగా కాంతారావు**
- **ఇరిగేషన్ అధికారులతో చరవాణిలో మాట్లాడిన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు**
- **రూ.18.06 కోట్ల వ్యయంతో ప్రారంభమైన ప్రాజెక్టు**
- **రైతులకు తక్షణ పరిహారం చెల్లించాలని డిమాండ్**
- **భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలని హామీ**
- **సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమానికి సిద్ధమని హెచ్చరిక....**

**కరక గూడెం ఫిబ్రవరి 26 (డిడి 9 వార్త)**


భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం లో 2023 సంవత్సరం లో అప్పటి పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు రూ.18 కోట్ల 6 లక్షల వ్యయంతో కరకగూడెం మండలం గొడుగుబండ గ్రామం వద్ద వట్టివాగు ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. రైతులు రెండు పంటలు పండించేలా, ఎండాకాలంలో కూడా సాగునీటి సమస్య లేకుండా ఉండాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును ప్రారంభించడం జరిగింది. స్థానిక రైతుల ఆశలు, ప్రాంతీయ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళిక రూపొందించబడిందని అప్పట్లో ఆయన పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం ప్రాజెక్టు డిజైన్‌లో మార్పులు చేసి రైతుల పొలాలను స్వాధీనం చేసుకుంటున్నారని, కానీ ఇప్పటివరకు వారికి ఒక్క రూపాయి పరిహారం కూడా చెల్లించలేదని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూములు కోల్పోయిన రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సరైన పరిహారం లేకపోవడం అన్యాయమని వారు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు ఈరోజు స్థానిక రైతులతో కలిసి ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించారు. పనుల ప్రగతిని పరిశీలించి, డిజైన్ మార్పులపై రైతుల అభ్యంతరాలను తెలుసుకున్నారు. అనంతరం ఇరిగేషన్ అధికారులతో చరవాణి ద్వారా మాట్లాడి, రైతులకు తక్షణ పరిహారం చెల్లించాలని, సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల అనుమతి లేకుండా, సరైన పరిహారం లేకుండా భూములను స్వాధీనం చేసుకోవడం తగదని ఆయన స్పష్టం చేశారు. ప్రాజెక్టు పనులు వేగవంతంగా పూర్తి కావాలంటే ముందుగా రైతుల సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. రైతుల హక్కులు కాపాడే వరకు తాను వారి పక్షాన నిలబడతానని హామీ ఇచ్చారు... అలాగే అనంతారం గ్రామంలో సిపిఐ పార్టీ మండల అధ్యక్షుడు వంగరి సతీష్ గారి తల్లి గారు (వంగరి సమ్మక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.వారి కుటుంబాన్ని పరామర్శించారు.. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ, మండల అధ్యక్షులు రావుల సోమయ్య. అనంతారం గ్రామ సర్పంచ్ పాయం కృష్ణవేణి, తుమ్మల గూడెం సర్పంచ్ తోలెం బాలరాజు,సీనియర్ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు....



# మేయర్ డిప్యూటీ మేయర్ కార్పొరేటర్ల ని సన్మానించిన ఆర్ ఏం పి, మరియు పి ఏం పి,అసోసియేషన్ అధ్యక్షులు

**డిడి9వార్త / రామగుండం ఫిబ్రవరి 25:**

గోదావరిఖని పట్టణంలోని ఆర్ ఏం పి, & పి ఏం పి, అసోసియేషన్ అధ్యక్షులు కజంపురం రాజేందర్ అధ్యక్షతన జరిగిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి , డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య , స్థానిక మరియు సహచర కార్పొరేటర్లతో కలిసి పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉంది.ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు అందించిన ఆత్మీయ సన్మానం నాకు మరింత బాధ్యతను గుర్తు చేసింది. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో నిరంతరం కృషి చేస్తున్న ఆర్ ఏం పి , పీ ఎం పీ,వైద్యులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, వారి సేవలకు నా పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇస్తున్నాను.ఈ ఆత్మీయ సన్మానానికి అసోసియేషన్ అధ్యక్షులు కజంపురం రాజేందర్ మరియు సభ్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.



# బొల్లె వెంకట చలమయ్య జ్ఞాపకార్థం రక్తదాన శిబిరం

- **రక్తదానం.. ప్రాణదానంతో సమానం ములుగు జిల్లా టీడీపీ సీనియర్ నాయకులు ఆత్మకూరి పట్టాబి**
- **గర్భిణులు, తలసేమియా బాధితుల కోసమే రక్తదాన శిబిరం - ట్రస్ట్ ఛైర్మెన్ కొప్పుల మురళి**

**ఫిబ్రవరి 25 డిడి9 వార్త వెంకటాపురం.**

ఆపదలో ఉన్న వారికి ఇచ్చే రక్తం మరొకరికి పునర్జన్మను ఇస్తుందని, రక్తదానం ప్రాణదానంతో సమానమని ములుగు జిల్లా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆత్మకూరి పట్టాబి అన్నారు. బుధవారం వెంకటాపురం గ్రామంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు బొల్లె వెంకట చలమయ్య జ్ఞాపకార్థం, మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ మరియు చేయూత స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ రక్తదాన శిబిరాన్ని ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టాబి మాట్లాడుతూ.. అత్యవసర సమయాల్లో రక్తం అందక ఎంతో మంది ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. ఆరోగ్యవంతుడైన ప్రతి ఒక్కరూ మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వల్ల ప్రాణాపాయంలో ఉన్న వారిని కాపాడవచ్చని పిలుపునిచ్చారు. అనంతరం రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేసి, వారిని అభినందించారు.

**గర్భిణులు, తలసేమియా బాధితుల కోసమే రక్తదాన శిబిరం**

మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొప్పుల మాట్లాడుతూ.. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల అవసరాల నిమిత్తం ఈ శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ శిబిరంలో సుమారు 33 యూనిట్ల రక్తాన్ని సేకరించామని, స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన యువతకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ పవన్ కుమార్ రక్తదాన శిబిరం నిర్వాహకులు బొల్లె సుదీర్, భాను, దాసు, సౌమిత్, బట్టి విజయ సూర్య, తాటి శ్రావణ్, కూసం సాంబం, బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్లు ఆదినారాయణ, పార్థు తదితరులు పాల్గొన్నారు.



# మంగపేట పోలీసుల కృషితో సీఈఐఆర్ ద్వారా రెండు మొబైల్ ఫోన్లు రికవరీ

**మంగపేట,ఫిబ్రవరి 24డీడీ 9 వార్త**

పోలీస్ స్టేషన్ పరిధిలో పోయిన రెండు మొబైల్ ఫోన్లను సీఈఐఆర్ (CEIR) పోర్టల్ సహాయంతో పోలీసులు విజయవంతంగా గుర్తించి స్వాధీనం చేసుకుని, అసలు యజమానులకు అప్పగించారు. నీలాద్రిపేటకు చెందిన యలం భిక్షపతి, తిమ్మంపేటకు చెందిన కల్తీ రోహిత్ లు తమ మొబైల్ ఫోన్లు 31012026న పోయినట్లు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన దర్యాప్తు అధికారి TVR Suri (ఎస్ఐ) ఆధ్వర్యంలో, పీఎస్ స్థాయి సీఈఐఆర్ ఆపరేటర్ N. Suresh (పీసీ 205) సాంకేతిక సహకారంతో మొబైల్ ఫోన్లను ట్రేస్ చేశారు. తదనంతరం స్వాధీనం చేసుకున్న మొబైల్ ఫోన్లను 25022026న సంబంధిత యజమానులకు అధికారికంగా అప్పగించారు. ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు సూచిస్తూ, మొబైల్ ఫోన్లు పోయిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేయాలని కోరారు.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాల బలోపేతానికి అధిక నిధులు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**పాలకుర్తి ఫిబ్రవరి 25(డిడి 9 వార్త)**

పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల బలోపేతానికి అధిక నిధులు కేటాయిస్తామని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు కళాశాలలో మార్చి 13వ తేదీన జరిగే జాతీయ సెమినార్ కార్యక్రమానికి రావాలని బుధవారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.రాముల ఆధ్వర్యంలో పాలకుర్తి క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే గారికి కలిసి ఆహ్వాన పత్రికను అందించారు ఈ సందర్భంగా కాలనీలో అవసరమైన మౌలిక వసతులు ఇతర సౌకర్యాల పై ఎమ్మెల్యే ఆరా తీశారు కళాశాలలో అవసరమైన తాగునీరు, ముత్రశాలలు మరుగుదొడ్లు, సిసి రోడ్లు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ప్రభుత్వ విద్యాసంస్థల్లోన నాణ్యమైన విద్య అందుతుందని వీటిని విద్యార్థులు సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు. విద్యారంగానికి ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తుందున్నారు. త్వరలో కళాశాలలో సందర్శిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం అడ్మిషన్ కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బోలగాని రాములు, అధ్యాపకులు డాక్టర్ సుజాత, డాక్టర్ సునీల్, రాధిక తదితరులు పాల్గొన్నారు


# అక్రమార్కుల కొమ్ముకాస్తున్న వ్యవసాయ అధికారులు

- **ఏవో, ఏఈఓ లపై చర్యలు తీసుకోవాలి**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా ఉపాధ్యక్షులు జన్నుదేవేందర్ మాట్లాడుతూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం మల్లంపల్లి మండలంలో ఏఈఓ ప్రైవేటు ఫర్టిలైజర్ షాపులకు బినామీగా పనిచేస్తున్నారు.

ఏ ఈ ఓ శ్రీధర్ ఫర్టిలైజర్ లక్ష్మీ ఫర్టిలైజర్ షాపులకు మల్లంపల్లిలో బినామీగా పనిచేస్తున్నాడు. తక్షణమే ఉన్నంత అధికారులు అతనిపైన చర్య తీసుకొని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. రైతులకు రెండు మూడు యూరియా బస్తాలు కావాలి అని అడిగిన వాళ్లకు ఇవ్వకుండా భూస్వాములకు ఎక్కువ రేటుకు అమ్ముతున్నారనీ అన్నారు. లక్ష్మీ ఫెర్టిలైజర్ షాపు ఏఈఓ శ్రీధర్ సహాయంతో ట్రాక్టర్లతో నీ మూడు నుంచి నాలుగు వందల బస్తాలను నిన్న నైటు 8:30 కు తరలించారని తెలిపారు.



## పెద్దపల్లి గడ్డపై
# కాంగ్రెస్ జెండా ఎగిరింది

- -పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ గా నుగ్గిళ్ల మల్లయ్య బాధ్యతలు స్వీకరణ..
- -వార్డుల్లో తిరగండి సమస్యలు తీర్చండి, ఫీల్డ్ లో ఉంటేనే వ్యవస్థ బాగుపడుతుంది.
- -ప్రతీ కౌన్సిలర్ ప్రజలందరికీ అందుబాటులో ఉండాలి.
- -పట్టణ ప్రగతికి కలిసి కట్టుగా పని చేయాలి.
- -పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.

**డిడి9వార్త / పెద్దపల్లి ఫిబ్రవరి 26:**

పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో బుధవారం రోజున పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు సమక్షంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ గా నూగిళ్ళ మల్లయ్య పదవి బాధ్యతలను స్వీకరించారు. తదుపరి నూతనంగా ఎన్నికైన పాలక వర్గానికి శుభాకాంక్షలు తెలిపి..ముందుగా ఎమ్మెల్యే విజయరమణ రావు ని మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ మరియు వేదపండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.అనంతరం పెద్దపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఎన్నికైన 36వ వార్డు కౌన్సిలర్ ముస్కాన్ నాజ్ నయ్యర్ ని ఎమ్మెల్యే విజయరమణ రావు శాలువాతో సన్మానించారు.


# బడే నాగజ్యోతి మంగపేటలో సుడిగాలి పర్యటన

**మంగపేట,ఫిబ్రవరి 25డీడీ 9 వార్త**

మంగపేట మండలంలో బడే నాగజ్యోతి సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాలను సందర్శించి పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలను పరామర్శించారు.

అకినేపల్లి మల్లారం గ్రామంలో జిల్లా సీనియర్ నాయకులు వత్సవాయి శ్రీధర్ వర్మ కాలుకు గాయం కావడంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదే గ్రామానికి చెందిన పార్టీ నాయకులు రాజమల్ల సుకుమార్ అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని కూడా పరామర్శించి ధైర్యం చెప్పారు.

అనంతరం కత్తిగూడెం గ్రామానికి చెందిన గ్రామ సోషల్ మీడియా ఇంచార్జ్ గంధం కిషోర్-కావ్య వధూవరులను ఆశీర్వదించారు. కొత్త చీపురుదుబ్బ గ్రామంలో జరిగిన పుష్పలంకరణ వేడుకలో పాల్గొని చి. హిమజను ఆశీర్వదించారు. బాలన్న గూడెం గ్రామంలో నిర్వహించిన పుట్టు వెంట్రుకల కార్యక్రమంలో చి. నిహాన్షికకు ఆశీస్సులు అందజేశారు. తదుపరి కోమటిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్-జ్యోతి కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాలలో



మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు యాదవ్, పార్టీ నాయకులు చిలకమర్రి రాజేందర్, కర్రీ శ్యాంబాబ, ఎట్టి జగదీష్, చల్లగురుగుల తిరుపతి, సత్యం, పూసల నర్సింహారావు, గ్రామ కమిటీ అధ్యక్షులు ఉడుగుల శ్రీనివాస్ యాదవ్, రావుల రమణ, పండా శ్రీనివాస్, రూప భద్రయ్య, యూత్ నాయకులు రమేష్, వేణు, ప్రవీణ్, సందీప్, జగదీష్, సిద్ధు, నాగేందర్, గుడివాడ శ్రీహరి, మునిగెల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జనగామ ప్రెస్టన్ ఆస్తులు పరిరక్షణ కై పిలుపునిచ్చిన క్రైస్తవ నాయకులు

**జనగామ ఫిబ్రవరి25(డిడి9) వార్త**

జనగామ స్థానిక పట్టణంలో గల ప్రఖ్యాత ప్రెస్టన్ పాఠశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రెస్టన్ విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కె. ఎం. జాన్ గారు హాజరై, ప్రెస్టన్ పాఠశాల స్థాపన, మిషనరీలు జనగామ మరియు హన్మకొండ ప్రాంతాల్లో చేసిన సేవలు, అలాగే మిషన్ ఆస్తుల వివరాల చరిత్రను విలేకరులకు వివరించారు. ప్రెస్టన్ ఆస్తుల పరిరక్షణకై జనగామ పట్టణ ప్రజలంతా సహకరించాలని ఆయన కోరారు. 1989 సంవత్సరంలో ఐదు ప్రాంత సభ్యులు - డి. జయరాజు (కావలి), చి. యేసురత్నం (నల్గొండ), శ్రీమతి వి.ఎస్. మోసెస్ (గుంటూరు), కె. పాల్ (మార్కాపురం), జి. వందనం (ఒంగోలు) - ప్రాపర్టీ అసోసియేషన్ ఆఫ్ బాప్టిస్ట్ చర్చెస్ (PABC) పై దాఖలు చేసిన దీర్ఘకాలిక సి.ఎస్. నం.124 కేసు ఒక కీలక మైలురాయిని చేరుకుంది. 1994లో నంబర్ పొందిన ఈ కేసులో, PABC నిధుల దుర్వినియోగం మరియు అనధికారిక ఆస్తి లావాదేవీలపై ఆరోపణలు చేయబడ్డాయి.



**ముఖ్య పరిణామాలు:**

1994లో మద్రాస్ హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పు ప్రకారం, పిటిషనర్లకు తెలియకుండా PABC ఎలాంటి ఆస్తి లావాదేవీలు చేయకూడదని స్పష్టం చేసింది.

25072000 తరువాత జరిగిన ఆస్తి అమ్మకాలు కోర్టు ధిక్కారంగా (Contempt) ప్రకటించబడ్డాయి.

జి.డి.డి. దివాకర్ అనధికారిక ఆస్తి విక్రయాలలో కీలక వ్యక్తిగా గుర్తించబడ్డారు.

అమల్గమేషన్ అంశంపై దాఖలైన పిటిషన్ నం.109 & 110 ప్రకారం, 03051974న ధృవీకరణ జరగగా, 05071974న రెండు కంపెనీ పిటిషన్లు ముగిసినట్లు నమోదు అయింది. అందువల్ల అమల్గమేషన్ అమలు కాలేదని, PABC కు ఆస్తుల అమ్మకాలు మరియు రిజిస్ట్రేషన్లు చేసే హక్కు లేదని స్పష్టమైంది.

అయినప్పటికీ, దేశవ్యాప్తంగా మరియు విదేశాలలో వెలువడిన వార్తల ప్రకారం జి.డి.డి. దివాకర్ అక్రమ విక్రయాలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.

అనేక దరఖాస్తులు మరియు విచారణల అనంతరం, 2019లో డి. అనిల్ రాజ్ మరియు డి. సునీల్ రాజు వాదిదారులుగా (Plaintiffs) చేర్చబడ్డారు.

అదేవిధంగా, O.S.A. No.69 of 1999 (27072004) ఉత్తర్వు ప్రకారం, కేసు తుది పరిష్కారం వరకు మరే ఇతర ఆస్తులను అమ్మకూడదని స్పష్టమైన ఆదేశం జారీ చేయబడింది.

19122024 తేదీ తుది ఉత్తర్వు ద్వారా సి.ఎస్. నం.124 ఆఫ్ 1994 మరియు సంబంధిత పిటిషన్లపై తుది తీర్పు వెలువడింది. ఇది ఈ కేసులో ఒక కీలక పరిణామంగా నిలిచింది.

కార్యక్రమంలో పాల్గొన్న వారు:

మిషన్ భూములు (Sy. No. 87, 88, 89) రక్షణ కోసం GPA హోల్డర్‌గా కె. ఎం. జాన్ గారు ముందుండగా, దేవదానం, డమేరా జేమ్స్, బక్కా ప్రవీణ్, యేసుపాదం, వెంకటేష్, రాజారత్నం, తుడి ఆనంద్, సామ్యూల్ కరుణాకర్, రాజ్‌కుమార్ రోడ్రిక్స్ మరియు ఫీల్డ్ ఎల్డర్స్, క్రైస్తవ నాయకులు పాల్గొన్నారు. ఈ తీర్పు బాప్టిస్ట్ సంఘాల భవిష్యత్తు, మిషనరీ దర్శనం మరియు మిషన్ ఆస్తుల పరిరక్షణపై విస్తృత ప్రభావాన్ని చూపనుంది.



## మానవత్వం చాటుకున్న
# పస్రా ఎస్సై తాజుద్దీన్

**గోవిందరావుపేట, ఫిబ్రవరి 25(డి డి 9 వార్త)**

మండల కేంద్రంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో స్థానికంగా కలకలం రేగింది. మండల కేంద్రానికి చెందిన మాజీ జెడ్పీటీసీ సభ్యులు సూరవరపు వెంకటరామయ్య రహదారి దాటుతున్న క్రమంలో వేగంగా వచ్చిన బైక్ ఢీకొట్టడంతో రోడ్డుపక్కన పడిపోయారు.

ఘటనను గమనించిన స్థానికులు వెంటనే పస్రా పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే ఎస్సై తాజుద్దీన్ సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వెంకటరామయ్యను ధైర్యం చెప్పి రోడ్డుపక్కన సురక్షితంగా కూర్చోబెట్టారు.

తక్షణమే ఫస్ట్ ఎయిడ్ ట్రీట్మెంట్ అందించి, పరిస్థితిని పరిశీలించిన అనంతరం మెరుగైన వైద్య చికిత్స కోసం అంబులెన్స్‌కు ఫోన్ చేసి సమీప ఆసుపత్రికి తరలించారు.

సమయస్ఫూర్తితో స్పందించిన ఎస్సై తాజుద్దీన్ చర్యలను స్థానికులు అభినందించారు. ప్రమాద సమయంలో పోలీసుల చురుకైన స్పందన మరోసారి, ప్రజల్లో విశ్వాసాన్ని పెంచిందని పేర్కొన్నారు.

ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.,

# నూతన వధూవరులను ఆశీర్వధించిన మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి

**మంగపేట ఫిబ్రవరి 25 డీడీ 9 వార్త**

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి & స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్నా సూచనల మేరకు, మంగపేట మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమరం బాలన్న అన్న వీరయ్య కుమారుడు రామకృష్ణ & సంధ్య ల వివాహానికి హాజరై నూతన వధువరులను ఆశీర్వధించిన ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి ఈ కార్యక్రమం లో... జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా సోషల్



మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, జిల్లా ప్రచార కార్యదర్శి కోడం బాలకృష్ణ, జిల్లా కార్యదర్శి తుడి భగవాన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగల బుచ్చిరెడ్డి, బ్లాక్ ఉపాధ్యక్షులు లక్కీ వెంకన్న, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు చాద మల్లయ్య, మండల బీసీ సెల్ అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు పల్లి కొండ యాదగిరి, మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ మైపతి రచన, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బడిశా ఆది నారాయణ, గద్దల సాయిబాబా, మండల సీనియర్ నాయకులు... పైయ్యావుల బాబురావు, కొమరం సారయ్య, బోనుగు హనుమంతరావు, బసరికాని నాగార్జున, బోనుగు సతీష్, వీర్ల రఘునాథ్ శ్రీను, యాదగిరి, మరియు తదితరులు పాల్గొన్నారు...

# పెద్దబీరవల్లి గ్రామశాఖ అధ్యక్షుడు ఆళ్ళమోహన్ రావుని కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరణ

- గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సిపిఎం పార్టీని ఏకగ్రీవం చేసేందుకు ఒప్పందం
- వ్యతిరేకించిన గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు
- గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి ఒట్టేంద్దు పోకడలు
- ఇప్పటి నుంచి గ్రామ కాంగ్రెస్ పార్టీకి,గ్రామశాఖ అధ్యక్షుడికి ఏ సంబంధం లేదు
- త్వరలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కనీ కలిసి వివరిస్తాం

**బోనకల్,ఫిబ్రవరి 25,(డీడీ9 వార్త):**

మండల పరిధిలోని పెద్దబీరవల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పని చేస్తున్న ఆళ్ల మోహన్ రావును గ్రామ కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశంలో తెలియజేశారు.మంగళవారం మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు పంది వెంకులు నివాసం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆళ్ళ మోహన్ రావు పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనీ పోటీలో లేకుండా చేసి,సీపీఎం పార్టీని ఏకగ్రీవం చేసేందుకు సిపిఎంతో రహస్య ఒప్పందం కుదుర్చుకుని తాను చెప్పినట్లు వినాలని,లేదంటే నా ఇష్టం వచ్చినట్లు చేస్తా ఎవరికి చెప్పాల్సిన అవసరం లేదని,నన్ను అడగాల్సిన అవసరం లేదంటూ తన ఇష్టారాజ్యంగా వ్యవహరించడం జరిగిందనీ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నిబంధనలను ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలను తుంగలో తొక్కి,సీపీఎం పార్టీని ఏకగ్రీవం చేసేందుకు శతవిధాల ప్రయత్నం చేశాడన్నారు,తాము అందరం ఏకీగ్రివాన్ని వ్యతిరేకించి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థినీ పోటిలో నిలపి ప్రచారం చేస్తున్న సమయంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఎట్టి పరిస్థితుల్లో ఓటు వెయ్యం,నీవు ముందు ఓట్లు అడుగుకుంటూ పొతే నీవెనుక నేను ఓట్లు వేయవద్దు అంటూ ప్రచారం చేస్తానని బహిరంగంగా అందరి ముందు సవాల్ విసిరినట్లు తెలియజేశారు,ఇదే విషయమై గ్రామంలోని మిగతా కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు సమావేశం ఏర్పాటు చేసి గ్రామ శాఖ అధ్యక్షుడు ఆళ్ల మోహన్ రావుని పార్టీ నుంచి బహిష్కరిస్తున్నమని నాయకులు పేర్కొన్నారు.ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ బీసీ సెల్ నాయకులు పిట్టల నాగేశ్వరరావు,పంది రామరావు,మండల ఎస్సీ సెల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉసికల సురేష్,మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ దేగల వేలాద్రీ,గొడుగు క్రిష్ణ,గొర్రెముచ్చు ఆనంద రావు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఉసికల రమేశ్,పిట్టల దుర్గారావు,ఆళ్ళ మురళీ, కొనంగి రాములు,పిట్టల సురేష్,ఆకం శ్రీను,పంది నరసింహారావు,గంగదారి శ్రీను,పంది అచ్చయ్య,పిట్టల నరేష్,పులగం వెంకట కృష్ణ,చిన్నబోయిన అప్పారావు, కుక్కల తిరపతి రావు,కుక్కల రవి,కుక్కల అనిల్,వేల్పుల శ్రీనివాసరావు,నాగటి లక్ష్మి నారాయణ తదితరులు పాల్గోన్నారు.



# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 11వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

- బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆధ్యాత్మిక వాతావరణం లో కళకళలాడిన పి వీ కాలనీ ఏరియా..
- ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రత్యేక పూజలు చేసిన పాయం.



**మణుగూరు. ఫిబ్రవరి 25 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని పీవీ కాలనీలో నిర్వహించిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 11వ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాలు మరియు ప్రాంత అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు.

బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తి వాతావరణంతో కళకళలాడాయి. భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకుని ఆశీర్వాదాలు పొందారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని ఎమ్మెల్యే పాయం తెలిపారు. సంప్రదాయాలను పరిరక్షిస్తూ పండుగలను ఘనంగా నిర్వహించడం ఆనందదాయకమన్నారు.ఎమ్మెల్యే స్వయంగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షులు కృష్ణంరాజు, గట్టయ్య, సమితి సింగారం ఉపసర్పంచ్ గాండ్ల సురేష్, కూనవరం ఉపసర్పంచ్ కోటుం మనోజ్, కూనవరం వార్డు సభ్యులు బర్ల శ్వేతన్, సుబ్బారెడ్డి, ఎస్ గణేష్ రెడ్డి,జీవి, జీవరత్నం, సింగరేణి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పాల్గొన్నారు.

# సేవ దృక్పథంతో బాధిత కుటుంబలకు అండగా SRR ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

- మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు గారి ఆదేశాల మేరకు

**పాలకుర్తి ఫిబ్రవరి 25(డిడి 9 వార్త)**

రాయపర్తి మండలం సన్నూర్ గ్రామంలో వివిధ అనారోగ్య కారణాల వల్ల చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని వారికి అర్థిక సహాయం చేయడం జరిగింది వారిలో 1) పసునూరి బుగ్గమ్మ 2) తాళ్లపెల్లి రవి, 3) తండాల యాదగిరి, 4) అబోథ్ మల్లేశం 5) పబ్బోజు సావిత్రమ్మ* లను ఈ రోజు వారిని పరామర్శించి SRR ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక్కో కుటుంబనికి ఆర్థిక సహాయం చేసిన SRR ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి గారు

ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్ మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్ మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి గజావెల్లి ప్రసాద్, కోలా సంపత్ స్థానిక నాయకులు అయిన స్థానిక సర్పంచ్ చిన్న పాక రజిత రాంబాబు గ్రామ పార్టీ అధ్యక్షులు పోతుల కొమురుమాళ్ళు ఉప సర్పంచ్ చీకటి కర్ణాకర్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు





# సీట్ బెల్ట్ పోలీసుల కోసం కాదు మీ ప్రాణల కోసం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్

**డిడి9వార్త / రామగుండం ఫిబ్రవరి 25:**

రోడ్డు ప్రమాదాలను నిర్మూలించాలనే లక్ష్యంతో అరైవ్ అలైవ్ రెండో విడుత కార్యక్రమం లో భాగంగా వాహనదారులందరు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, తప్పని సరిగా సీటు బెల్ట్ ధరించాలని హెచ్చరించిన పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ తెలిపారు..రామగుండం పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో బస్టాండ్ ప్రాంతంలో పోలీస్ అధికారులు సిబ్బందితో విస్తృతంగా సీట్ బెల్ట్ వినియోగం పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. సీట్ బెల్ట్ లేకుండా డ్రైవింగ్ చేసే వారిని గుర్తించి, ప్రతి ఒక్కరూ వాహనాలు నడిపే సమయంలో సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా సీట్ బెల్ట్ ధరించకపోవడం వలన ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయని, తమ విలువైన ప్రాణాలను కోల్పోవడం జరిగిందని, కావున తమ విలువైన ప్రాణాలు కాపాడు కోవడానికి డ్రైవింగ్ సమయంలో సీట్ బెల్ట్ చాలా అవసరమని, ఫోర్ వీలర్స్ వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని తెలియజేస్తు అవగాహన కల్పించారు.



# సౌర విద్యుత్ ఉపయోగాలను ప్రజలకు తెలియజేయండి

- టిజిఎన్పిడిసిఎల్ మేనేజింగ్ డైరెక్టర్ కె. వరుణ్ రెడ్డి

**బోనకల్,ఫిబ్రవరి 25,(డీడీ9 వార్త):**

మండల పరిధిలోని చిరునోముల ముష్టికుంట్ల కలకోట బ్రాహ్మణపల్లి గ్రామాలను బుధవారం నాడు టిజి ఎన్పీడీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ కె వరుణ్ రెడ్డి సౌర విద్యుత్ పనులను పరిశీలించారు అనంతరం విద్యుత్ వినియోగదారులతో మాట్లాడుతూ సౌర విద్యుత్ వల్ల కలిగే ప్రయోజనాలను వినియోగదారులకు వచ్చే ప్రయోజనలతో మాట్లాడి తెలియజేశారు ఆ గ్రామ సర్పంచులతో కూడా మాట్లాడి సౌర విద్యుత్తుల ప్రయోజనాలను వారు తెలియజేశారు.బోనకల్ మండలంలోని 22 గ్రామాలకు మోడల్ సోలార్ పథకం కింద గృహ వినియోగదారుల కోసం 2 కిలోవాట్ ఆన్ గ్రిడ్ సౌర విద్యుత్ వ్యవస్థలు మరియు వ్యవసాయ మోటర్లకు 7.5 కిలోవాట్ గ్రౌండ్ మౌంటెడ్ సౌర ప్లాంట్ల వ్యవస్థ బలోపేతంపై జరిగింది. మరియు విద్యుత్ అధికారులకు సౌర విద్యుత్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని వారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిజి ఎన్పీడీసీఎల్ చీఫ్ ఇంజనీర్ ఐపిసి వెంకటరమణ, ఖమ్మం జిల్లా సూపర్డెంట్ ఇంజనీర్ ఈ.శ్రీనివాసా చారి, కన్స్ట్రక్షన్ డివిజనల్ ఇంజనీర్స్ బద్రుపవర్ , మధిర డివిజనల్ ఇంజనీర్ బి. శ్రీనివాసరావు, రెడ్కో మేనేజర్ పి.అజయ్, కన్స్ట్రక్షన్ ఎడిఈ కిరణ్ చక్రవర్తి,ఏ డీ ఈ బోనకల్ వైపీ ఆనంద్ కుమార్, ఏఈ టి. మనోహర్ బోనకల్ విద్యుత్ శాఖ సిబ్బంది ఆ గ్రామాల సర్పంచులు విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు.



# రాబోయే మూడేళ్లలో అశ్వారావుపేటను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**అశ్వారావుపేట:ఫిబ్రవరి25(డిడి 9 వార్త)**

గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అశ్వారావుపేట మండలంలో విస్తృతంగా పర్యటించి వినాయకపురం ఆసుపాక నందిపాడు కోయరంగాపురం గుమ్మడపల్లి బచ్చువారిగూడెం నారాయణపురం గాండ్లగూడెం అనంతారం మళ్ళాయిగూడెం కేశప్పగూడెం ఊట్లపల్లి అశ్వారావుపేట మున్సిపాలిటీ పాతనారవారిగూడెం మద్దికొండ గ్రామ పంచాయితీల పరిధిలో వివిధ గ్రామాలలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రారంభోత్సవాల్లో పాల్గొన్నారు

ఈ సందర్భంగా ఇటీవల పూర్తి చేసిన సీసీ రోడ్లను అధికారికంగా ప్రారంభించారు అదేవిధంగా కొత్తగా నిర్మించబోయే సీసీ రోడ్లకు శంకుస్థాపనలు కూడా చేశారు కార్యక్రమంలో భాగంగా మండలంలోని స్వయం సహాయక సంఘాల కోసం కమ్యూనిటీ భవనాల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధితో పాటు ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నట్టు పేర్కొన్నారు అన్ని రంగాలలో అశ్వారావుపేట నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దటానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తుమ్మ రాంబాబు, ఆత్మకమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, జూపల్లి ప్రమోద్, పంచాయతీరాజ్ డిఇ శ్రీధర్, ఏఈ అక్షిత, ఆర్డబ్ల్యూఎస్ డిఈ సాల్మన్, ఏఈ సతీష్ , అంగన్వాడీ అధికారులు సర్పంచులు ఉపసర్పంచులు మున్సిపల్ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మణుగూరు శ్రీ కాళీమాత ఆలయ పునఃప్రతిష్ఠకు కేంద్ర మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి సానుకూల స్పందన

- **ఆలయానికి ప్రత్యామ్నాయ స్థలం, పరిహారం కేటాయించాలని జిల్లా కలెక్టర్‌కు ఆదేశం**
- **భక్తుల మనోభావాలను గౌరవిస్తూ నిర్ణయం తీసుకోవాలని లేఖ**

**మణుగూరు,ఫిబ్రవరి.25 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలంలోని చారిత్రాత్మక శ్రీ కాళీమాత ఆలయ తరలింపు మరియు పునఃప్రతిష్ఠా పనులపై కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి గారు సానుకూలంగా స్పందించారు. భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (బి టి పి ఎస్) రైల్వే లైన్ నిర్మాణంలో భాగంగా 55 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ ఆలయం తొలగింపుకు గురవుతున్న నేపథ్యంలో, ఆలయ కమిటీ విన్నపాన్ని పరిశీలించిన మంత్రి తక్షణమే చర్యలు చేపట్టారు.


ఈ మేరకు మంత్రి కార్యాలయం నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్‌కు అధికారికంగా లేఖ పంపడం జరిగింది.

రైల్వే లైన్ నిర్మాణం కారణంగా ఆలయాన్ని ప్రస్తుత ప్రాంతం నుండి తరలించాల్సి ఉన్నందున, శాస్త్రోక్తంగా పునఃప్రతిష్ఠించడానికి తగిన ప్రత్యామ్నాయ స్థలాన్ని కేటాయించాలని మంత్రి కోరారు.

ఆలయ నిర్మాణానికి మరియు తరలింపుకు అవసరమైన నష్టపరిహారాన్ని కూడా నిబంధనల ప్రకారం అందించాలని సూచించారు.

గత 55 ఏళ్లుగా ఈ ప్రాంత భక్తుల ఆరాధ్య దైవంగా ఉన్న కాళీమాత ఆలయానికి ఉన్న ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను మరియు భక్తుల సెంటిమెంట్లను దృష్టిలో ఉంచుకుని ఈ సమస్యను పరిష్కరించాలని మంత్రి కలెక్టర్‌కు పంపిన లేఖలో పేర్కొన్నారు.

ఆలయ ట్రస్టీ శ్రీ ఉప్పల సత్యనారాయణ శాస్త్రి గారి కుమారుడు శ్రీ ఉప్పల శ్రీఖర్ మరియు హిందూ బంధువు శ్రీ.గడ్డం రాము అందించిన విన్నపం మేరకు మంత్రి స్పందిస్తూ, నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ నిర్ణయం పట్ల ఆలయ కమిటీ సభ్యులు మరియు మణుగూరు భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



तरूण कुमार चक्रवर्ती
తరుణ్ కుమార్ చక్రవర్తి
Tarun Kumar Chakravarthy

सत्यमेव जयते

अपर निजी सचि...
कोयला एवं खान ...
भारत सरकार
Additional Private Secr...
Minister of Coal & M...
Government of In...

Ref#MoCoal&Mines/Gen/Hyd/SB/2026/4305 Date: 24th Feb. 2026

To
The Collector & District Magistrate
Bhadradri Kothagudem District
Kothagudem

Subject: Request for allotment of alternate land and compensation for S... Kalimatha Alayam, Manuguru – Forwarding of representation – Reg

Sir / Madam,

The Office of the Hon'ble Minister of Coal & Mines, Government ... India, **Shri G. Kishan Reddy**, Hyderabad, has received a representatio... from Shri Uppala Satyanarayana Shastri (Mob. No. 9440545464), Truste... Sri Kalimatha Alayam, Manuguru, wherein it is submitted that due to th... construction of the BTPS Railway line, the Sri Kalimatha Alayam, which ha... been in existence for the past 55 years, is required to be shifted from i... present location. The temple holds significant religious importance and de... sentimental value for the devotees in the locality. In view of the abo... circumstances, he has requested that suitable alternate land may kindly ... allotted and appropriate compensation may also be provided for t... construction, keeping in view the sentiments and devotion of the devotees.

As desired by the Hon'ble Minister, the aforesaid representation ... forwarded herewith for your kind consideration and do the needful as p... the norms, please.

With regards,

Yours sincere...

(TARUN KUMAR CHAKRAVARTH...
(Contact # 799537190...

Office of the Minister of Coal & Mines Govt. of India

...: Room No. 353, 'A' Wing, 3rd Floor, Shastri Bhawan, New Delhi-110001, Tel. : 23387277, 23383109, 23...
Camp Office : 205, MS-II, Old MLA Quarters, Hyderguda, Hyderabad-500029
Tel.: 040-23237733, E-mail : tarun.chakravarthy@gov.in

# దొమ్మేటి ప్రసంగి ఆకస్మిక మరణం పట్లదిగ్భ్రాంతి.. !!

- **ఆవేదనవ్యక్తంచేసినఎస్సీ ఎస్టీ టీచర్స్ అసోసియేషన్,,**
- **తెలంగాణ రాష్ట్ర ప్రధానకార్యదర్శి మడే బిక్షపతి,,,**
- **తోటి ఉద్యోగులు శ్రేయోభిలాషులు నివాళులు,,**




**ఏటూరునాగారం క్రైం డిడి9వార్త పిబ్రవరి 25**

భూపాలపల్లిజిల్లారేగొండ మండలం యుపిఎస్ దామరంచపల్లి పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ సాంఘిక శాస్త్రం బోధించే ఉపాధ్యాయుడన్నారు దొమ్మటి ప్రసంగి మంగళవారం రాత్రి గుండెపోటుతో మరణించడం యావత్ ఉపాధ్యాయ లోకానికి దిగ్భ్రాంతి గురి చేసిందన్నారు, దుమ్మడి ప్రసంగి భూపాలపల్లి జిల్లా ఎస్సీ ఎస్టీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా వ్యవహరిస్తూ ఉపాధ్యాయ సమస్యలను పరిస్కరించెదన్నారు ఉపాధ్యాయుల అభివృద్ధితొపాటు తన ఉపాధ్యాయ వృత్తిలో వృత్తి నిబద్ధతతో అంకితభావంతోపనిచేసెదన్నారు ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారు వారు ఉన్నత స్థానంలో నిలుచుటకు కృషిచేసి తల్లిదండ్రుల ఆశలకు అనుగుణంగా విద్యార్థులను మలిచేది ఈరోజు గ్రూప్స్ స్థాయి అధికారులుగా డాక్టర్లుగా ఇంజనీర్లుగా రాజకీయ నాయకులుగా ఎదగడంలో విశేష కృషి చేశారన్నారు అంతేగాకుండా అంబేద్కర్ ఆశయాల్లో భాగంగా ఎస్సీ ఎస్టీ టీచర్స్ ను వారికి వృత్తిపరంగా రావలసిన పదోన్నతులు గాని ఇతర సౌకర్యాలు గాని కల్పించడంలో ఎనలేని కృషి చేశారు అందరి హృదయా లను గెలుచుకున్నారు సంఘాలకు అతీతంగా అందరి దగ్గర మంచి మర్యాద చూడకున్నారు నేడు వారి అంతక్రియలకు వచ్చిన వివిధ సంఘాల ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు అందరితో తమ తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమానికి భూపాలపల్లి జిల్లా ఉపాధ్యాయులు మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యాయులు ములుగు జిల్లా ఎస్సీ ఎస్టీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దుప్పటి సుందర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందు ప్రకాశం జిల్లెల్ల కుమారస్వామి ఎస్సీ ఎస్టీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గొర్రె విజయభాస్కర్ మొదలగువారు పాల్గొన్నారు



# ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ ను ఘనంగా సన్మానించిన... HMTV ఉమ్మడి ఖమ్మం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రవి కిరణ్

**మణుగూరు. ఫిబ్రవరి 25 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా,మణుగూరు మండలం, సమితి సింగారం గ్రామపంచాయతీకి ఉప సర్పంచ్ గా నియమితులైన గాండ్ల సురేష్ ను పూలమాల మరియు శాలవాలతో ఘనంగా సన్మానించి అభినందనలు & శుభాకాంక్షలు తెలిపిన ఉమ్మడి ఖమ్మం జిల్లా HMTV జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మానుకొండ రవికిరణ్. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామా శ్రీనివాసరెడ్డి, హెచ్ఎంటీవీ పినపాక నియోజకవర్గ రిపోర్టర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎదులాపురం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ కలిసిన గ్రానైట్ మార్కర్ యూనియన్ సభ్యులు

**ఖమ్మం:ఫిబ్రవరి25 (డిడి 9 వార్తలు)**



ఎద్దులాపురం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ మంచి వ్యక్తి తండ్రికి తగ్గ తనయుడు ప్రజల కోసం పాటుపడే వ్యక్తి గ్రానైట్ అనుబంధమైన వ్యక్తి గ్రానైట్ సమస్యలపై పోరాడే వ్యక్తిమంచి గుణం ఉన్నవ్యక్తి అందర్నీ కలుపుకుపోయే వ్యక్తి ఈరోజు ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ గౌరవ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో ఏదులాపురం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గా తమ్మినేని నవీన్ నియమితులైన సందర్భంగా వాళ్ల స్వ గ్రామంలో కలిసి పుష్పగుచ్ఛం, సాలువతో సన్మానం చేసిన యూనియన్ సభ్యులు వారితో పలు సమస్యలు వల దృష్టికి తీసుకెళ్లడం జరిగిన మీకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని సహాయ సహకారాలు అందిస్తామని యూనియన్ సభ్యులు వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ కోరటం జరిగినది. మున్సిపల్ వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ ఇంటి వద్ద ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు ప్రెసిడెంట్ పాషా,గారు వైస్ ప్రెసిడెంట్ గిరి, మరో వైస్ ప్రెసిడెంట్ భద్రం ,సెక్రటరీ జానీ , ట్రెజరర్ టు రామ్మూర్తి ,జాయింట్ సెక్రెటరీ నరసింహారావు ,ఈసీ మెంబర్ వడ్లకొండ శీను, మొదలైన వారు పాల్గొనడం జరిగినది.

# మల్లంపల్లిలో యూరియా బస్తాల దోపిడి దొంగ



- లక్ష్మీ ఫర్టిలైజర్ యజమాని వక్రమార్గంలో రైతుల నిలువు దోపిడి
- బస్తా కు ఒక్కంటికి ₹100 అదనంగా వసూలు
- నిబంధనలకు నీళ్లు వదిలి బడా రైతులకు యూరియా సరఫరా
- యూరియా బస్తాలు దోపిడీ చేస్తున్న ప్రైవేట్ పర్టిలైజర్ యజమానులు
- 400 యూరియా బస్తాలు రెండు ట్రాక్టర్లలో అక్రమ తరలింపు
- కృత్రిమ యూరియా కొరతను సృష్టిస్తున్న ఫర్టిలైజర్ యజమాని
- ఫర్టిలైజర్ లైసెన్సు వెంటనే రద్దు చేసి, ఫర్టిలైజర్ యజమాని పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి
- వంత పాడుతున్న మల్లంపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్
- తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న మండల వ్యవసాయ శాఖ అధికారి
- జిల్లా వ్యవసాయాధికారికి ఫిర్యాదు చేసిన ప్రజా సంఘం
- ఏవో ను, ఏఈఓ లను వెంటనే సస్పెండ్ చేయాలి
- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రత్నం ప్రవీణ్
- కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జన్ను దేవేందర్

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

మల్లంపెల్లి మండలకేంద్రంలో యూరియా బస్తాలు పెద రైతులకు (చుట్టూ పక్కల గ్రామాల రైతులకి) ఇవ్వకుండా రైతు సేవ కేంద్రం కు సంబంధించిన గోదాం నుండి పెద్ద రైతులకు భూస్వాములకు ట్రాక్టర్ల లోడ్లు నింపి పంపిస్తూ అధిక ధరలకు విక్రయిస్తు ప్రైవేట్ పర్టిలైజర్ యజమానులు వారికి వంత పాడుతూ మండల వ్యవసాయ శాఖ అధికారి ఇష్టరాజ్యం గా వ్యవహరిస్తున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ (సిపిఎం) ములుగు జిల్లా కమిటీ సభ్యులు రత్నం ప్రవీణ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయం లో ఏవో వినయ్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

ఫర్టిలైజర్లతో కుమ్మక్కై అక్రమాలకు పాల్పడుతున్న మండల వ్యవసాయ అధికారి శ్రీధర్ను, వ్యవసాయ విస్తరణ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ మల్లంపల్లి మండల కేంద్రంలో ఉన్న




లక్ష్మి ఫర్టిలైజర్ హకా (రైతు సేవ కేంద్రం) షాపు యజమాని గత వారం రోజుల నుండి పేద రైతులు పట్టా పాస్ బుక్ భూమి కాగితాలు పట్టుకొని రెండు మూడు యూరియా బస్తాలు కావాలని చెప్పులు అరిగేలా తిరిగినా గాని పట్టించుకోకుండా లేవు అని సమాధానం చెబుతూ ఆన్లైన్లో చేసుకోవాలి అంటూ బస్తాలు ఇవ్వకుండా దాచుకొని నిన్న రాత్రి 9 గంటల సమయంలో 350 పైగా యూరియా బస్తాలను రెండు ట్రాక్టర్లోర్లు నింపి అక్రమంగా భూస్వాములకు ఇవ్వడం జరిగింది ఒక పక్క పేద రైతులు ఒకటి రెండు కావాలని అడుగుతున్న ఇవ్వకుండా కృత్రిమ కొరత సృష్టించి ఆయా బస్తాలన్నింటినీ భూస్వాములకు అధిక రెట్లకు అమ్ముకుంటూ ఇష్ట రాజ్యాంగ వ్యవహరించడం జరుగుతోంది. ఆయా విషయమై మండల వ్యవసాయ శాఖ అధికారి తెలియజేయగా ఆ అధికారి కూడా ఫర్టిలైజర్ యజమానితో ఫోన్లో మాట్లాడి ఫలానా రైతులు నీ పైన ఫిర్యాదు చేస్తున్నారు. అని ఫర్టిలైజర్ షాపు యజమానికి చెపుతూ ఆయనకు వత్తాసు పలకడం వల్ల ఆయా యజమాని ఎవరైతే రైతులు ఉన్నారో వారిని తిడుతూ దుర్భాషలాడుతూ వారి పై గొడవలకు పోతు మీకు పిండి బత్తాలు ఇవ్వము ఎక్కడ చెప్పుకుంటారో చెప్పుకోండి అని హేళన చేస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరించడం జరుగుతోంది. మల్లంపల్లి మండల కేంద్రంలో ఉన్న ఈ ఫర్టిలైజర్ షాప్ కు అసలు యూరియా బస్తాలు బుకింగ్ షాప్ లిస్టులో ఈ షాప్ పేరు లేదు, పర్మిషన్ లేదు, అలాంటప్పుడు ఆయా ఫర్టిలైజర్ షాప్ లో ఎలా పిండి బస్తాలు అమ్మడం జరుగుతుంది ఆన్లైన్లో పిండి బస్తాలు బుకింగ్ చేసుకోవాలనుకున్నప్పుడు మండల వ్యాప్తంగా ఒక రామచంద్రపూర్ ఫర్టిలైజర్ షాప్ మాత్రమే చూపించడం జరుగుతోంది. అలాంటప్పుడు అక్కడ యూరియా కొరత చూపించడం జరిగింది. కానీ ఆన్లైన్లో అసలు షాప్ పేరే నమోదు లేని ఫర్టిలైజర్ షాప్ గోదాం లో అన్ని వందల ఫర్టిలైజర్ యూరియా

బస్తాలు ఎక్కడి నుండి వచ్చాయి వ్యవసాయశాఖ అధికారులు ఏం చేస్తున్నారు. ఆయా విషయాల పైన మండల వ్యవసాయ శాఖ అధికారిని ప్రశ్నించగా సరైన సమాధానం ఇవ్వకుండా ఇష్టానుసారంగా మాట్లాడి సమాధానం చెప్పకుండా ఫోన్ కట్ చేయడం జరిగింది.

ఈ విధమైన అంశాలన్నింటిపైన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి దృష్టికి తీసుకుపోవడం జరిగింది ఎవరైతే యూరియా బస్తాల కొరత సృష్టించి భూస్వాములకు మాత్రమే వందలకు వందలు బస్తాలు ఇస్తున్నారో ఆయా లక్ష్మి ఫర్టిలైజర్ యజమానిపై చర్యలు తీసుకోవాలి షాపును మూసివేయాలి అలాగే ప్రైవేటు ఫర్టిలైజర్ యజమానులకు గతంలో కూడా ఇలానే వత్తాసు పలుకుతున్న మల్లంపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి పైన కూడా చర్యలు తీసుకోవాలి. సస్పెండ్ చేస్తేనే ప్రైవేట్ ఫర్టిలైజర్ ఆగడాలు తగ్గుతాయని అన్నారు. ఈ విధమైన యూరియా కొరత సృష్టించడం వల్ల చిన్న సన్న గారు రైతులందరూ తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అలాగే జిల్లా వ్యాప్తంగా కూడా ఈ సమస్య చాలా తీవ్రంగా ఉంది. చదువుకోలేని రైతులు పట్టా పాస్బుక్ లేని రైతులు చాలామంది ఉన్నారు. అలాంటి వారందరికీ ఈ ఆన్లైన్ విధానం పెట్టడం వల్ల యూరియా బస్తాలు దొరకక బ్లాక్లో అధిక ధరలు చెల్లించి కొనుక్కోవలసిన పరిస్థితి ఇదే అదునుగా ప్రైవేటు ఫర్టిలైజర్ షాపులు యూరియా బ్లాక్ దందాను నిర్వహిస్తూ అధిక ధరలు కు అమ్ముతూ పేద సన్నకారు రైతులను ఆర్థిక దోపిడీ చేస్తున్నారు. ఈ తథంగామంతా జిల్లా వ్యవసాయ శాఖ అంతా చూస్తూనే నిమ్మకు నీరు ఎత్తినట్టుగా అలా ఉండిపోతా ఉన్నది ఇప్పటికే వివిధ మండలాలలో క్రాఫ్ రిజిస్ట్రేషన్ పంట నమోదు కు సంబంధించి మండల వ్యవసాయ శాఖ అధికారులు రిజిస్ట్రేషన్ చేయాలి అలా రిజిస్ట్రేషన్ సరిగ్గా చెయ్యకపోవడం వల్ల రైతుల అనేక మంది ఈరోజు మండల వ్యవసాయ శాఖ అధికారుల వెంబడి తిరుగుతున్న వాళ్లు పట్టించుకోవడం లేదు ఇదే అదునుగా 1000 నుండి 2000 తీసుకొని క్రాఫ్ రిజిస్ట్రేషన్ (పంట నమోదు) చేస్తున్నారు. ఆయా రిజిస్ట్రేషన్ పెట్టుకొని యూరియా బస్తాలు తీసుకోవాలని ఆలోచనతో ఈరోజు రైతులు ఉన్నారు ఈ విధంగా రైతుల అవసరాలను కూడా వ్యవసాయ శాఖ అధికారులు ఆసరా చేసుకొని రైతులను మరింత ఆర్థిక దోపిడీ చేస్తున్నారని వారు తెలియజేశారు. వెంటనే జిల్లా వ్యవసాయ శాఖ అధికారి స్పందించి యూరియా దందాను అరికట్టాలి. అలాగే రైతులకు అవసరం ఉన్నంత మేరకు యూరియా బస్తాలు పంపిణీ చేయాలి ప్రైవేటు ఫర్టిలైజర్ యజమానుల ఆగడాలను దందాను అరికట్టాలని వారి డిమాండ్ చేశారు లేని యెడల రైతులను ప్రజలను సమీకరించి ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు తోకల రవి మరియు మల్లంపల్లి మండల పార్టీ నాయకులు జన్ను దేవేందర్, గణేష్, అశోక్, యాకయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

# స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం

- *పేదింటి ఆడపిల్లల తల్లిదండ్రులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం....
- ఆడపిల్లలను చదివిస్తే ఎవరికి తీసుపోరు....
- ప్రస్తుతం ఆడపిల్లలే అన్ని రంగాలలో దూసుకెళ్తున్నారు....*
- కొండంత అండగా కల్యాణ లక్ష్మి పథకం.....
- పేదింటి ఆడపిల్లల తల్లిదండ్రులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం....

**జనగామ ఫిబ్రవరి 25 (డిడి 9 వార్త ) బ్యూరో**

మగ పిల్లలకంటే ఎక్కువగా ఆడపిల్లలే అన్ని రంగాలలో దూసుకువెళ్తున్నారని అందుకు మనం చేయాల్సింది ఆడపిల్లలను బాగా చదివించడనే అని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.

రఘునాథపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రఘునాథపల్లి మండలానికి సంబందించిన 41మంది కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్దిదారులకు 41లక్షల 04వేల 756రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు పంపిణి చేశారు.

అంతకు ముందు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భేటీ పడావో భేటీ బచావో కార్యక్రమంలో భాగంగా రెండవసారి ఆడ పిల్లలు పుట్టిన తల్లులు బాధపడకుండా ప్రభుత్వం భరోసా కల్పించేందుకు ఆడపిల్లలకు ఉపయోగపడే వస్తువుల కిట్ పంపిణి చేస్తుందని తెలిపారు. ఈ రోజు ఆ కిట్ ల పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కిట్ లో డైపర్లు, పౌడర్, సోప్ వంటి మంచి హైజినిక్ వస్తువులతో కూడిన కిట్ అందిస్తున్నట్లు తెలిపారు. ఆడపిల్లలను బాగా చదివిస్తే ఎవరికీ తీసిపోరని అన్నారు. రెండవసారి ఆడపిల్లలు పుట్టారని తల్లులు బాధపడవద్దని అన్నారు. భగవంతుని ఆశీస్సులుతోనే ఆడపిల్లలైన, మగ పిల్లలైన పుడతారని దానికి తల్లిని నిందించాల్సిన అవసరం లేదని అన్నారు. విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాలలో ఆడపిల్లలే రానిస్తున్నారని తెలిపారు. ఆడపిల్ల పుడితే ఇంటికి మహాలక్ష్మి వచ్చినట్లే నని కావున మనందరం కలిసి ఆడ పిల్లలను కాపాడుకుందామని పిలుపునిచ్చారు.

పేదింటి ఆడపిల్లల తల్లిదండ్రులకు కళ్యాణ లక్ష్మి పథకం కొంత ఆర్థిక వెసులుబాటును కల్పిస్తున్నదని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదని అన్నారు. ఇంట్లో ఆడపిల్ల పెళ్లి చేయాలి అంటే తల్లి దండ్రులు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, కానీ ఇవాళ రాష్ట్రప్రభుత్వం ఇచ్చే ఒక లక్ష 116 రూపాయలు ఎంతో



భరోసా ఇస్తుందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఈ రెండు సంవత్సరాల కాలంలో రైతు సంక్షేమపైన, మహిళా సంక్షేమం పైన ప్రత్యేకించి పేద వర్గాల సంక్షేమం పైన దృష్టి పెట్టి కొత్తగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు. అందులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం ద్వారా ప్రతీ ఇంటికి 200యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ షాపుల ద్వారా పేద వర్గాలకు సన్నబియ్యాన్ని పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి సంక్షేమ పథకాలను రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు.




# గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపై కలెక్టరేట్ ధర్నా

**జనగామ ఫిబ్రవరి 25 (డిడి 9 వార్త ) బ్యూరో**

జనగామ జిల్లా రఘునాథపల్లి మండలంలో గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.

Centre of Indian Trade Unions (సీఐటీయూ) మరియు తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ & వర్కర్స్ యూనియన్ జిల్లా రాపర్తి రాజు పిలుపు మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని, ప్రతినెల 25వ తేదీ లోపు జీతాలు కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు.

అదేవిధంగా గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న సిబ్బందికి పిఎఫ్,ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని,

అనులైన్ నమోదుకానీ పంచాయితీ కార్మికులును నమోదు చేయాలి

విధుల్లో భద్రతా చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బస్వ రామచంద్రం,సీనియర్ నాయకులు మల్లేశ్, ఎన్ యాకన్న, సంగి కృష్ణకర్, టీ యాకూబ్, మహేందర్, ఉప్పుగొని రాజేష్, మైలారపు స్వామి,సత్యనారాయణ, బీడి ఆనందం, రత్నసింగ్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల సాధన కోసం పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు.

# శక్తి మిల్క్ డైరీలో పెలుడు – కార్మికులకు గాయాలు

**జనగాం ఫిబ్రవరి 25 (డిడి 9 వార్త)**

రఘునాథపల్లి మండలం గోవర్ధనగిరి గ్రామంలో ఉన్న శక్తి మిల్క్ డైరీలో అకస్మాత్తుగా పెలుడు సంభవించింది. ఈ ఘటనలో ముగురికీ గాయాలు ఇందులో ఇద్దరు వ్యక్తుల పరిస్థితి విషమం వివేక్, రాంగోపాల్ కీ తీవ్రంగా గాయపడ్డట్లు సమాచారం.

గాయపడిన వారిని వెంటనే హైదరాబాద్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తుండగా, ప్రమాదానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేపట్టారు

ఒవేన్ ఛాంబర్ మరియు కంప్రెసర్ వళ్ళనె అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు

శక్తి మిల్క్ డైరీ ప్రాంతంలో ఉద్రిక్తత నెలకొంది.

# మంత్రి తుమ్మల నాగేశ్వర రావు గారి మీద దుష్టచారాలు మానుకోవాలి...

- **నారాయణపురం సొసైటీ మాజీచైర్మన్, మరియు**
- **మాజీ డిసిసిబి డైరెక్టర్ నిర్మల. పుల్లారావు...**

**అశ్వరావుపేట:ఫిబ్రవరి 25(డిడి 9 వార్త)**

రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు గారిపై దుష్ప్రచారాలు చేయడమే పనిగా ఈ రోజు కొందరు రాజకీయ పార్టీలు, ముఖ్యంగా బిఆర్ఎస్ పార్టీ, ఎందుకు అరుస్తున్నాయి తెలుసా?

భయం. స్పష్టమైన భయం.

ఎందుకంటే తుమ్మల నాగేశ్వరరావు గారు ఒకసారి అక్రమాలపై దృష్టి పెట్టితే ఆ ఫైల్ చివరివరకు వెళ్తుంది. ప్రభుత్వ భూములు ఎక్కడ దోచుకున్నారో, ఎవరి పేర్లపై దాచారో, ఎవరు పేదల పేరుతో డబ్బులు వసూలు చేసారో అన్నది వెలుగులోకి వస్తుందనే భయం.

అక్రమంగా ప్రభుత్వ భూములు ఆక్రమించి కోట్ల విలువైన ఆస్తులు సొంతం చేసుకున్నవారికి ఇప్పుడు నిద్ర పట్టడం లేదు. "రేపు తుమ్మల మన వెనకాల పడతారా? మనం దోచుకున్న భూములను తిరిగి ప్రభుత్వానికి అప్పగించాలా? జైలుకు వెళ్లాల్సి వస్తుందా?" అన్న ఆందోళన వారిని కుదిపేస్తోంది. అందుకే ఫేక్ న్యూస్, అసత్య ఆరోపణలు, దుష్ప్రచారాలు.

తుమ్మల గారు భూములు ఆక్రమించే నాయకుడు కాదు. ఆక్రమించిన భూములను తిరిగి ప్రభుత్వానికి తీసుకువచ్చే నాయకుడు. అదే తేడా.

**పేదల పేరుతో రాజకీయాలు చేసే వారు ఒక వైపు.**

పేదలకు నిజంగా న్యాయం చేసే వారు మరో వైపు.

అధికారంలో ఉన్నా, లేకపోయినా ఆయన వ్యక్తిత్వం మారదు. అధికారంలో ఉంటే అభివృద్ధి కోసం కఠిన నిర్ణయాలు తీసుకుంటారు. అధికారంలో లేకపోతే తన వ్యవసాయం చూసుకుంటూ గౌరవంగా జీవిస్తారు. రాజకీయాలు ఆయనకు వ్యక్తిగత సంపాదన కోసం కాదు, ప్రజల ఆస్తిని కాపాడటానికి. ఉమ్మడి ఖమ్మం ప్రజలు చూస్తున్నారు. ఎవరు దోచుకున్నారు, ఎవరు కాపాడుతున్నారు అన్నది వారికి తెలుసు. భూములు దోచుకున్నవారే



ఈరోజు ఎక్కువగా కేకలు వేస్తున్నారు. నిజం నెమ్మదిగా నడిచినా గమ్యానికి చేరుతుంది. తుమ్మల గారి పోరాటం చట్టపరమైనది, ప్రజాపరమైనది, న్యాయపరమైనది. అసత్యాలు గోల చేస్తాయి. నిజం తీర్పు చెబుతుంది.

# ఏ జీ సి కాలేజిని ఐటిడి ఏ పీ ఓ ఆకస్మిక తనిఖీ..!!

- **విద్యార్థినిలకు పరీక్షాసామాగ్రి పంపిణీ,,**
- **ట్రావెలింగుకు ఖర్చులకు అమౌంట్ మంజూరు,,,**
- **విద్యార్థినిల సమస్యల పట్ల జాగ్ర గా ఉండాలని ఆదేశం,,,**
- **కళాశాలలో పలు పనులు మరమ్మత్తులకు ఆదేశం,,**
- **కొతులబెడద నివారణకు సోలార్ పెన్సింగు ఏర్పాటు,,,**

**ఏటూరునాగారం క్రైం**

**డిడి9వార్త పిబ్రవరి 25**

ఏజెన్సీలోని తాడ్వాయి మండలకేంద్రం లొగల ఏ జి సి కాళాశాలను ఐటిడి ఏ పీ ఓ చిత్రమిశ్ర సందర్శించారు ఆకస్మీకంగా తనిఖీచేశారు విద్యార్థినిలను సమావేశపరచి సమస్యలను అడిగితెల్సుకున్నారు, బుధవారం నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం అయ్యాయి వాటికికావలసిన సామాగ్రి లేవనితెలపడంతొ వెంటనె అధికారులను పంపించి తెప్పించారు అదే విధంగా పరీక్షాపత్రం కు వెల్లివచ్చెఖర్చులను మంజూరిచేయించారు, కొతులబెడద ఉందని విద్యార్థినిలు ఆవేదన వ్యక్తంచేశా



రు సోలార్ పెన్సింగును ఏర్పాటుచేయించారు ఇంకా ఏమైన సమస్యలు ఉన్నట్లయితె తనదృష్టికి తేవాలని సూచించారు, కళాశాల ప్రిన్సిపాల్ తొ విడి విడిగామాట్లాడారు, కళాశాల అభివృద్ధి పట్లజాగ్రత్తగా ఉండాలన్నారు, విద్యార్థులు కొన్నిసమస్యలు చెప్పుకోలేనివిధంగా ఉంటారు కళాశాల నిర్వహకులు సంయమనంతొ అడిగితెల్సుకుని పరిస్కరించాలని ఆదేశించారు,

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై క్రమశిక్షణ చర్యలు

# తప్పవు.. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్

**మణుగూరు. ఫిబ్రవరి 25 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్ష సమావేశాన్నీ ఏర్పాటుచేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్. ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నేరస్థులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విషయంలో జాప్యం వహిస్తే సహించేది లేదని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని అన్నారు. పెట్రోలింగ్ , బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడు రోడ్డుపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలన్నారు. మద్యం సేవించి వాహనాల నడుపుతూ ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారినీ గుర్తించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదుచేసి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు.





# "నా కొడుకు వస్తున్నాడు" అంటూ ఆనంద బాష్పాలు.

- బడే దామోదర్ తల్లి భావోద్వేగం.
- 30 ఏళ్లుగా ఎదురుచూసిన తల్లికి నెరవేరిన ఆశ.
- వృద్ధాప్యంలోనూ కొడుకును చూడాలనే ఆరాటం.
- గ్రామాన్ని సందర్శించిన విలేకరులతో సంబర క్షణాలు.
- కాల్వపెల్లిలో పండుగ వాతావరణం...ఎదురుచూపులు కొనసాగుతున్నాయి.

5



DD9 వార్త
తెలుగు దినపత్రిక
గురువారం 26-02-2026



# ఏజెన్సీలో సిండికేటులు

## వైన్స్ లో సిండికేట్ వ్యాపారుల హస్తం..ఏజెన్సీ ప్రజలు కోల్పోతున్నారు సమస్తం

ఏజెన్సీ ప్రాంతమైన చర్ల మండలం అభివృద్ధితో అలరారుతోందా? ప్రగతి పథంలో దూసుకుపోతుందా? అనే ప్రశ్న, ప్రశ్నార్థకంగానే మిగిలిపోయింది... ఎందుకంటే కొంతమంది అక్రమార్కులు ఏజెన్సీ ప్రాంతాన్ని వారి వ్యాపార సామ్రాజ్యంగా మార్చుకొని గిరిజనులను వారి బానిసలుగా చేసుకొని రాజ్యమేలుతున్నారు. ఈ నేపథ్యంలో అక్రమార్కుల బారిన పడి పేద ప్రజలు నిరుపేదలుగా మిగిలిపోతున్నారు ధనవంతులు మరింత ధనవంతులుగా ఎదిగిపోతున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు కొన్ని ప్రత్యేకమైన హక్కులు, చట్టాలున్నాయి.

చర్ల, ఫిబ్రవరి 25 (డిడి 9 వార్త)

2

- ఏజెన్సీలో లిక్కర్ సిండికేట్లు.. అధిక ధరలతో దుకుంటున్నారు కోట్లు
- వైన్ షాపులో అడిగిన మందు దొరకదు.. బెల్టు షాపులో మాత్రం దొరకని మందు ఉండదు
- ముడుపుల మత్తులో ఎక్సైజ్ శాఖ అధికారులు.. ఏజెన్సీని సిండికేట్లకు దారా దత్తం చేశారని విమర్శలు
- సిండికేట్లు ఏలుతున్నారు రాజ్యం.. అధికారులు పోస్తున్నారు అవినీతి ఆజ్యం
- తతంగమంతా నడిపించేది అధికారులేనేమో బహుశా.. అందుకే కాబోలు చూస్తున్నారు తమాషా

## బృందావనం వెంచర్ అక్రమాలపై అధికారుల మౌన ముద్ర..




5

- ఇంకెన్నాళ్లీ కాలయాపన? నిబంధనలు గాలికి నాలాలు కబ్జాకు!

## మల్లంపల్లిలో యూరియా బస్తాల దోపిడి దొంగ

- లక్ష్మీ ఫర్టిలైజర్ యజమాని వక్రమార్గంలో రైతుల నిలువు దోపిడి
- బస్తా కు ఒక్కంటికి ₹100 అదనంగా వసూలు
- నిబంధనలకు నీళ్లు వదిలి బడా రైతులకు యూరియా సరఫరా
- కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జన్ను దేవేందర్

11





# ఏజెన్సీలో సిండికేటులు

- సిండికేట్ తో అధికారులు కలిపారు చేతులు.. చిన్నాభిన్నమవుతున్న గిరిజనుల బతుకులు
- మద్యం సేవించి ఒళ్ళు గుల్ల చేసుకుంటున్న మందుబాబులు.. అధిక ధరలు వడ్డించి అక్రమార్కులవుతున్నారు నవాబులు
- నాటు సారా పై ఎక్సైజ్ శాఖ ఉక్కుపాదం.. బెల్టు షాపులకు మాత్రం మినహాయింపెందుకని అభియోగం
- బెల్ట్ షాపులకు లక్షల్లో లిక్కర్ సరఫరా.. ప్రతి ఏడాది వైన్ షాపుల్లో కొనసాగుతున్న పరంపర

## వైన్స్ లో సిండికేట్ వ్యాపారుల హస్తం..ఏజెన్సీ ప్రజలు కోల్పోతున్నారు సమస్తం

**చర్ల, ఫిబ్రవరి 25 (డిడి 9 వార్త)**

అలాంటిది ఈ ప్రాంతంలో గిరిజన హక్కులను కాలరాస్తూ వారి ఆస్తులను హరిస్తూ వారి ఆశలను ఆవిరి చేస్తూ ఆర్థికంగా బలపడుతున్నారు కొందరు లిక్కర్ వ్యాపారులు. వడ్డించేవాడు మనవాడైతే అన్న రీతిలో అధికారుల దన్ను చూసుకొని పెచ్చరిల్లిపోతున్నారు వైన్స్ సిండికేట్ వ్యాపారులు. వైన్ షాపులకు టెండర్లు వేసేది గిరిజనులే, లాటరీలో వైన్ షాపులను దక్కించుకునేది గిరిజనులే కానీ ఇదంతా నామమాత్రమే పేరు మాత్రమే వారిది పెత్తనమంతా సిండికేట్ సారుది.. వైన్ షాపు వారి కైవసం కాగానే అక్రమార్కుల అసలైన ఆ(వే)ట మొదలు.. ఆర్థికంగా బలహీనులైన ఆదివాసీలకు డబ్బు ఆశ చూపి, వాటాల వలవేసి, లక్షల్లో ఆఫర్లు ఇచ్చి వారిని ఆటబొమ్మలను చేసి వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని లిక్కర్ మాఫియా ఆర్థికంగా ఎదుగుతూ అధిక లాభాలు ఆర్జిస్తూ పేద గిరిజనులను దోచుకుంటున్నారని, గిరిజనుల జీవితాలు మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న మాదిరిగా వారి స్థితిగతుల్లో ఎలాంటి మార్పు లేకపోవడం కదు విచారకరం. ఇది ఇలా ఉండగా కొంత మంది లిక్కర్ సిండికేట్ వ్యాపారులు ఇచ్చే ఆఫర్లకు లొంగని వ్యక్తులను బెదిరింపులకు గురిచేసైనా ఆ వైన్ షాప్ దక్కించుకోవడానికి ఏ మాత్రం వెనుకాడడం లేదని ఏజెన్సీ వాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో వైన్స్ సిండికేట్ వ్యాపారులకు ఎక్సైజ్ శాఖ అధికారుల అండదండలు మెండుగానే ఉన్నాయని సిండికేట్ వ్యాపారులు అధికారులకు దండిగానే ముడుపులు ముట్టజెబుతున్నారని ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో సిండికేట్ వ్యాపారులు రెచ్చిపోతూ అధిక లాభార్జనే ధ్యేయంగా ఏజెన్సీలో ఇష్టానుసారంగా చట్టాలను చేతిలోకి తీసుకుని బెల్టు షాపులను సృష్టించి వాటిని అన్ని గ్రామాలకు విస్తరించి ఏజెన్సీలోని యువతను, పేద ప్రజలను మద్యానికి బానిసలను చేసి వారిని అడ్డంగా దోచుకుంటున్నారని వారిపై స్థానికులు తీవ్రంగా మండిపడుతున్నారు. ఈ మేరకు యథేచ్ఛగా వ్యాపారాలు నిర్వహిస్తున్న వ్యాపారుల ఆగడాలకు అడ్డుకట్ట వేయాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులే ఈ దందాలకు, పైరవీలకు తెరలే పుతున్నారని కొంతమంది ఆదివాసీలు, పేద ప్రజలు నిర్వహించే నాటు సారా తయారీ స్థావరాలపై దాడులు చేపడుతున్న ఎక్సైజ్ శాఖ అధికారులు బెల్ట్ షాపుల వైపు కనీసం తొంగి చూడకపోవడం వెనుక ఉన్న ఆంతర్యం ఏంటని? నాటు సారా తయారు చేయడం నేరం, చట్ట విరుద్ధం.. మరి బెల్ట్ షాపులు నడపడం నేరం కాదా అని దుయ్యబట్టారు. ఈ తరుణంలో ఎక్సైజ్ శాఖ అధికారుల వ్యవహార తీరుపై నీలి నీడలు కమ్ముకుంటున్నాయి. ఈ క్రమంలో ఏజెన్సీలోని చట్టాలను అపహాస్యం చేస్తూ, నిబంధనలు ఉల్లంఘిస్తూ వినియోగదారులకు ఎమ్మార్పీ (గరిష్ట రిటైల్ ధర) కంటే అధిక ధరలకు మద్యాన్ని విక్రయిస్తూ వారిని మోసం చేస్తూ వారిని నిరుపేదలుగా మార్చి వారి కుటుంబాలను రోడ్డుకీడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సిండికేట్ వ్యాపారుల స్వలాభం కొరకు బెల్ట్ షాపులను నడిపిస్తూ బెల్ట్ షాప్ నిర్వాహకులకు అధిక లాభాలను ఎరగా చూపి వైన్ షాప్ లోని సరుకునంతా బెల్ట్ షాపులకు తరలించి వారి వద్ద అధిక ధరలు వసూలు చేస్తుంటే బెల్టు షాపు నిర్వాహ కులు వినియోగదారులకు వారు విక్ర యించిన ధర కంటే రెట్టింపు ధరకు విక్రయిస్తున్నారని, వినియోగదారులను నిలువు దోపిడీ చేస్తు ఆదాయం గడుస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏ పట్టణాల్లోనూ, ఏ నగరాల్లోనూ లేని, కనబడని బెల్ట్ షాపు వ్యవస్థను ప్రశాంతంగా ఉండే పల్లె ప్రాంతాల్లోని ప్రజలకు సైతం అలవాటు చేసి వారిని మద్యానికి బానిసలను చేసి వారి జీవితాల్లో విషాన్ని విరజిమ్మి కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తూ వారి జీవితాల్లో చీకటిని నింపు తున్న లిక్కర్ సిండికేట్ వ్యాపారు లకు త్వరలోనే తగిన గుణపాఠం చెబుతా మని, వంద గొడ్లు తిన్న రాబం దు ఒక్క గాలివానకు నేలకూలినట్లుగా అక్రమా ర్కులకు కూడా ఈ గతి పడుతుందని ఆదివాసీ ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరిస్తున్నారు. మద్యం వ్యాపారులు సిండికేట్ అవ్వడం మూ లంగా ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారని, సిండికేట్ వ్యాపారం చట్టవిరుద్ధమని తెలిసి కూడా అక్రమార్కుల అరాచకాలను ప్రోత్సహిస్తూ వారికి వంత పాడుతూ వారి అడుగులకు మడుగులెత్తుతు అవినీతికి పాల్పడుతున్న అధికారుల పై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు ఉన్నతాధికారులను కోరుకుంటున్నారు. ఎట్టకేలకు ప్రజలందరిలో లిక్కర్ సిండికేట్, బెల్ట్ షాపుల అక్రమ దందాలపై క్రమంగా అవగాహన ఏర్పడుతున్న నేపథ్యంలో ఆదివాసీ సంఘాలు, వివిధ పార్టీల నాయకులు, సాధారణ ప్రజలు అభివృద్ధి కొరకు హక్కుల కొరకు ధర్నాలు, పోరాటాలు చేసే యోచనలో ఉన్నట్లు సమాచారం. ఈ తరుణంలో యువతలో కూడా చైతన్యం రావాలని, మన రాష్ట్రంలోనే మద్యం రహిత ప్రాంతంగా మన ఏజెన్సీ ప్రాంతం మొదటి స్థానంలో నిలవాలని ఆశిద్దాం...

